

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

జగన్ సహా మంత్రులు, వైసీపీ నేతలు దోపిడీనే పనిగా పెట్టుకుని రాష్ట్రంలో వ్యవసాయ, సాగునీటి రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. అన్నపూర్ణగా పేరొందిన ఏపీలో వ్యవసాయం, సాగునీటి రంగాలను భ్రష్టు పట్టించారు. ఆగష్టు ఒకటో తేది నుంచి పదిరోజుల పాటు చేపట్టే పెన్నా టు వంశధార ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా చూడొద్దు. ప్రజా అవగాహన కార్యక్రమంగా చూడాలి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2232.1 కి.మీ.**

29-7-2023 నడిచిన దూరం: **16 కి.మీ.**



### భగభగ మండుతున్న చంద్రుడు

# విలవిలలాడుతున్న జగన్ దండు

**జగన్ వైఫల్యాలపై చంద్రబాబు 4 రోజుల వరుస దాడి ● రైతులు, సాగునీటి ప్రాజెక్టులు కుదేలైన తీరు వెల్లడి**

**ధీటైన సమాధానాలు చెప్పలేని ప్రభుత్వ దుస్థితి ● ముందున్న మొసళ్ల పండగపై బెంబేలు**

చంద్రకాంతి, సూర్యకాంతులకు మధ్య ఉన్న తేడా ప్రతి సామాన్యుడికి తెలుసు. అయితే... చంద్రుడే సూర్యుడిగా మారితే? రేయింబవళ్లు ప్రజలు చెమటలు కక్కాల్సి వస్తుంది. ఈ వారంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, ఆయన అనుచర గణానికి అదే పరిస్థితి ఎదురైంది. తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు విమర్శల ప్రతాపానికి అధికారగణం విలవిలలాడి, చెమటలు కక్కే పరిస్థితికొచ్చారు. అదెలాగంటే... మంగళవారంతో మొదలుపెట్టి శుక్రవారం దాక ఒక పటిష్టమైన ప్రణాళికాబద్ధంగా, నవ్యాంధ్రలో 2014-19 మధ్య తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన బృహత్ సంపద సృష్టి ప్రయత్నానికి నేటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గండికొట్టిన వైనాన్ని మీడియా ద్వారా ప్రజలకు పూసగుచ్చినట్లు వివరించారు. ఈ విషయంలో ప్రజలను చైతన్యవంతులు చేయటానికి చంద్రబాబు వరుసగానాలుగు రోజులు కష్టపడ్డారు. జగన్‌రెడ్డి నిర్వాకాలను ప్రశ్నించలేని అంకెలు, ఆధారాలతో వివరించారు.

3



# మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే బాబే సీఎం కావాలి!




- పాలసీల తయారీలో ప్రొఫెషనల్స్‌ని భాగస్వాములను చేస్తాం
- ప్రకాశం జిల్లాను ఫార్మాహబ్‌గా తీర్చిదిద్దుతాం
- ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారకూడదు
- న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తాం
- వన్ టైమ్ సెటిల్ మెంట్‌తో విద్యార్థుల సర్టిఫికెట్లు ఇస్తాం
- వర్కింగ్ ప్రొఫెషనల్స్‌తో ముఖాముఖిలో యువనేత లోకేష్

సంతనూతలపాడు: ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులను చూస్తుంటే బాధేస్తుంది. లాయర్లు, డాక్టర్లు, టీచర్లు అన్నిరంగాల నిపుణులు జగన్ బాధితులే. నాలుగేళ్లుగా ఆర్థిక కార్యకలాపాలు పూర్తిగా ఆపేసాడు, రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయింది. రాష్ట్రం అభివృద్ది బాట పట్టాలంటే మళ్లీ చంద్రబాబే సిఎం కావాలని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం గుండ్లాపల్లిలో వర్కింగ్ ప్రొఫెషనల్స్ తో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అప్పు చేసి సంక్షేమం చెయ్యడం గొప్ప కాదు...సంపద సృష్టించి సంక్షేమం అందించే సామర్థ్యం ఒక్క చంద్రబాబుకే ఉంది. జగన్ కుడి చేత్తో 10 రూపాయిలు ఇచ్చి ఎడమ చేత్తో 100 రూపాయిలు లాక్కుంటున్నాడు. ప్రొఫెషనల్స్ అంతా రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలి.

- మిగతా 4వ పేజీలో...

### ప్యాలెస్‌లో పెత్తందారు జగన్‌రెడ్డి

# చెరువులు, గుంతల్లో పేదలు

8



ప్రాజెక్టుల సాక్షిగా జగన్ వైఫల్యాలను
**జనం ముందు ఎండగట్టనున్న చంద్రబాబు**
- అచ్చెన్నాయుడు

వివరాలు 10వ పేజీలో..

వచ్చింది రూ.70 వేల కోట్లు ...
**పేదలకు పంచింది రూ.9వేల కోట్లు**
- నీలాయపాలెం విజయ్‌కుమార్

వివరాలు 11వ పేజీలో..

**డబ్బులకు సీట్లమ్మి పేద విద్యార్థుల ఆశలు చిదిమేస్తున్న జగన్**
- ధూళిపాళ్ల నరేంద్ర

వివరాలు 12వ పేజీలో..

**మాచర్లలో హద్దు మీరుతున్న పిన్నెల్లి**

వివరాలు 7వ పేజీలో..

**జగన్ అక్షింతలతో భారతి పేరుపై మాట మార్చిన అజేయ కల్లం**

వివరాలు 2వ పేజీలో..

# భగభగ మండుతున్న చంద్రుడు - విలవిలలాడుతున్న జగన్ దండు



ప్రజల్లోకి ఏవిషయం తీసుకెళ్లాలనుకున్నా చంద్రబాబు సంయమనంతో వ్యవహరిస్తారు. జగన్ అనుచర గణం వాడే అరుపులు, రంకెలు, కేకలు, ఆధారాలులేని దూషణలు, బూతులకు దూరంగా ఉంటారు. రైతాంగం, సాగునీటి ప్రాజెక్టుల విషయాల్లో ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నంలో లోతైన పరిశోధన, పరిశీలన, నాటి-నేటి తీరుకు సంబంధించి తులనాత్మ కతలతో ప్రాజెక్టులవారీగా, ప్రాంతాలవారీగా జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టారు. ఈ ప్రయత్నంలో ఒక నూతనమైన చంద్రబాబు అవిష్కారమయ్యారు. చంద్రబాబు దాడి తీరు, దాని ప్రభావంపై వైసీపీ నాయకుల్లో తీవ్రంగా చర్చ జరుగుతున్నట్లు, అందోళనవ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

చంద్రబాబు చేసిన ఈ ప్రయత్నానికి తగు ప్రచారం లభించటంతో జగన్‌రెడ్డి వైఫల్యాలు ప్రజల్లోకి చొచ్చుకుపోయాయి. దీంతో జగన్‌రెడ్డితో పాటు ఆయన భజన గణం నివ్వెరపోయారు.

### చంద్రబాబు శంఖారావం

రైతాంగంతోపాటు వారికెంతో అవసరమైన సాగునీటి రంగానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వెన్నుపోటు పొడిచిన వైఖరిని వరుసగా నాలుగు రోజులు చంద్రబాబు తేటతెల్లం చేశారు. ఇందుకోసం ఆయన ఎంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. దాదాపు 70శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇంతమందిని తన నిర్లక్ష్యం,వంచనతో ఇక్కట్లపాలు చేసిన జగన్‌రెడ్డి విధానాలను మొదట ఎండగట్టి ఎన్నికల సమరానికి శంఖనాదం పూరించారు చంద్రబాబు.

మంగళవారంనాడు 'జగన్ పాలనలో అన్నదాత ఆక్రందన-రైతు బతకాలంటే జగన్‌పోవాలి' అన్న శీర్షికతో రైతాంగం ఏవిధంగా కుదేలైందో చంద్రబాబు సమగ్రంగా వివరించారు. తదుపరి మూడు రోజులు వ్యవసాయానికి వెన్నెముక అయిన సాగునీటి ప్రాజెక్టులను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఏవిధంగా నిర్వీర్యం చేశాడో బట్టబయలు చేశారు. బుధవారంనాడు 'రాయలసీమ ద్రోహి జగన్'పేరున,గురువారంనాడు 'పడకేసిన కోస్తాంధ్ర ప్రాజెక్టులు-ప్రజా ద్రోహి జగన్'శీర్షికన, శుక్రవారం నాడు 'జీవనాడి పోలవరానికి జగనే శని' అంటూ జగన్‌రెడ్డి తీరును తూర్పార పట్టారు చంద్రబాబు.

### సంపద సృష్టి నాడు-విధ్వంసం నేడు

సంక్షేమ పథకాలతో పేదలకు అండగా నిలవడానికి సంపద సృష్టి అవసరాన్ని గుర్తించిన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 14 ఏళ్లు ఆ దిశగా సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు. విభజనానంతరం ఏర్పడిన నవ్యాంధ్ర పునర్నిర్మాణం కోసం రెట్టించి మరీ ఐదేళ్లు రేయింబవళ్లు కష్టపడ్డారు. సంక్షేమ పథకాల సంఖ్యను, విస్తృతిని పెంచటంతోపాటు శీఘ్ర ఆర్థిక ప్రగతి కోసం రాజధాని అమరావతి ప్రాజెక్టు, నదుల అనుసంధానానికి అహర్నిశం కృషి చేశారు.

సంపద సృష్టిలో ఎక్కువ శాతం ప్రజలు ఆధారపడి జీవించే వ్యవసాయం, దానికి అనుబంధమైన సాగునీటి రంగాలపై తన హయాంలో చంద్రబాబు పూర్తిగాదృష్టి కేంద్రీకరించారు.నవ్యాంధ్రలోని మూడు భౌగోళిక ప్రాంతాల్లో ప్రవహించే నదులను స్థానికంగాను, రాష్ట్రస్థాయిలోను అనుసంధానం చేసి ప్రతిఎకరాకు నీరివ్వాలన్న కలతో విశేష ప్రయత్నంచేశారు. ప్రతిఎకరాకు నీరిచ్చి వ్యవసాయంపై అధారపడి జీవించే ప్రతివారి అదాయాన్ని పెంచి, భూముల విలువల పెంపునకు దోహదంచేసి,తద్వారా శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చి సంపద సృష్టి చేయాలనేది చంద్రబాబు ఆలోచన. దీని ద్వారా సంక్షేమపథకాలను మరింత పటిష్టంగా అమలుచేయొచ్చని ఆయన విశ్వాసం.

### ఆవేదన, ఆగ్రహం,ఆవేశం, సూర్యప్రతాపం

అటువంటి తన నవ్యాంధ్ర స్వప్నానికి ఆలోచనా రాహిత్యంతో,కమీషన్ల కక్కుర్తితో, విధ్వంసక మానసికతతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తూట్లు పొడవడంపట్ల చంద్రబాబు తీవ్ర ఆవేదనను, అగ్రహాన్ని, ఆవేశాన్ని వ్యక్తంచేశారు. జగన్‌రెడ్డి ఇట్టి నిర్వాకాల పరిణామాలను చైతన్యవంతమైన ప్రజలు అర్థం చేసుకోవాలని నవ్యాంధ్ర కోలుకోవాలంటే జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని సూచించారు.

జగన్ వైఖరితో అంధకారమైన నవ్యాంధ్ర భవిత పట్ల తన హృదయాంతరాళాల నుంచి పెల్లుబికిన ఆవేదన,ఆగ్రహం, అందోళనలను వ్యక్తపరిచేటప్పుడు చంద్రబాబు సూర్య ప్రతాపంతో భగభగలాడారు. ఈ నాలుగు రోజులుగా ప్రతి మీడియా సమావేశంలోను అంకెలు,ఆధారాలతో జగన్‌రెడ్డి విధ్వంసాన్ని ఎత్తిచూపే ప్రయత్నంలో గంటల సేపు నిలబడి 72సంవత్సరాల చంద్రబాబుచేసిన ప్రజెంటేషన్లను వీక్షించిన పాత్రికేయులు, టీవీల్లో ప్రత్యక్ష ప్రసారాలను చూసిన ప్రజలు ఆశ్చర్యపోయారు. ఈ ప్రయత్నం నవ్యాంధ్ర పట్ల చంద్రబాబుకున్న ప్రేమ, చిత్తశుద్ధిలకు ప్రత్యక్ష సాక్ష్యమని వారంటున్నారు.

### పోలవరం వాస్తవాలు - మంత్రి రంకెలు

నవ్యాంధ్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఇప్పట్లో పూర్తయ్యే సూచనలు లేవని కేంద్రం పార్లమెంట్ సాక్షిగా వెల్లడించింది. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దాదాపు రూ.12,000కోట్లు ఖర్చుచేసి 72 శాతం పనులు పూర్తి చేయగా... 2019లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచినేటి వరకు కేవలం రూ.4వేల కోట్లే ఖర్చుపెట్టి అరేడుశాతం కూడా పనులు చేయకుండా జీవనాడిని చిదిమేసిన జగన్‌రెడ్డిని పోలవరానికి పట్టిన శని జగన్ అని చంద్రబాబు శుక్రవారం చేసిన వ్యాఖ్య పట్ల అధికారపార్టీ శనివారం స్పందించింది.

పోలవరాన్ని ముఖ్యమంత్రి జగన్ ఇంకో పదేళ్లపాటు వెనక్కు నెట్టాడని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలతో, ప్రజలపై ఆ వ్యాఖ్యల ప్రభావాన్ని గుర్తెరిగిన అధికారపార్టీ కంగారు పడింది. నీటి పారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు శనివారంనాడు స్పందించారు. వాస్తవాల ఆధారంగా చంద్రబాబు ఎత్తిచూపిన జగన్ వైఫల్యాలకు పాయింట్ వారీగా స్పందించకుండా.. తనకు సహజమైనరంకెలతో ముఖ్యమంత్రిని సమర్థించే విఫల ప్రయత్నం చేశారు మంత్రి. చంద్రబాబుచేసిన ఖర్చులో కేవలం నాలుగో వంతు మాత్రమే పోలవరంపై ఎందుకు ఖర్చు చేశారో వివరించే ప్రయత్నం చేయలేకపోయారు మంత్రి. రాజకీయ ఆరోపణలు,దూషణలతో అసలువిషయాన్ని తిమ్మిని బమ్మిని చేయాలనే ప్రయాస ఆయనది.

ఎంతో ప్రాయాసపడి పోలవరం తుది ఖర్చును రూ.55వేల కోట్లకు పైగా పలు స్థాయిల్లో కేంద్ర ప్రభుత్వ అమోదాన్ని చంద్రబాబు సాధించగా..ఈమొత్తానికి కేంద్రం తుది ఆమోదం ఇంత వరకు ఎందుకు జగన్‌రెడ్డి సాధించలేదో చెప్పలేకపోయారు అంబటి.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వేసే ప్రతి అడుగు, చేపట్టే పని పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్ర జలసంఘం అనుమతి,అమోదాలతో మాత్రమే జరుగుతుంది. ఆ మేరకే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు కాఫర్ డ్యాముల నిర్మాణం, వాటి మధ్యలో డయాఫ్రం వాల్ నిర్మాణాలు జరిగాయి. వీలైనంత త్వరలో పోలవరాన్ని పూర్తిచేయాలని ఈ విధంగా గత ప్రభుత్వం నిర్మాణాలు చేపడితే..అదేదో తప్పైనట్లు జగన్‌ప్రభుత్వం చెబుతూ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలనే విఫల ప్రయత్నం చేస్తోంది.

జాతీయ ప్రాజెక్టైన పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టవలసిఉండగా ఆ బాధ్యతను అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు తీసుకుందని మంత్రి అంబటి ప్రశ్నించటం విడ్డూరంగా వుంది. నవ్యాంధ్ర ప్రయోజనాలతో ముడిపడివున్న పోలవరాన్ని త్వరితగతిన పూర్తి చేయటంలో ఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందో అన్న ప్రశ్నకు మంత్రే జవాబు చెప్పాలి.

పోలవరం నిర్మాణంలో విపరీతమైన జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకమే కారణమని పార్లమెంట్ లోనూ, సమాచార హక్కు కింద వేసిన ప్రశ్నకు జవాబుగా కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. సంబంధిత కేంద్ర సంస్థల అనుమతితోనే కాఫర్ డ్యాములు,డయాఫ్రం వాల్ నిర్మాణం గతప్రభుత్వం సమాంతరంగా చేపడితే... 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టర్‌ను మార్చి, దాదాపు 15నెలలపాటు ఎట్టి పనులు జరగకుండా చేయటం వలన...ఆ సమయంలో చేయాల్సిన పనులు చేపట్టక పోవటం వలన మాత్రమే డయా ఫ్రంవాల్ దెబ్బ తిన్నదని ఇప్పటికే స్పష్టమైంది.

ఈ విధంగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు సూర్యప్రతాపంతో చంద్రబాబు రైతాంగ, సాగునీటి రంగాలను నీట ముంచిన వైనాన్ని ఎత్తి చూపటంతో.. సరైన సమాధానం చెప్పే ధైర్యంలేక, ఊరిపి సలపక.. ముమ్ముందు చంద్రబాబు ఇలా ఎన్నిదాడులు చేస్తారోనన్న భయంతో జగన్ బృందం చెమటలు కారుస్తోంది.

అగస్టు మొదటివారం నుండి రాష్ట్రంలోని వివిధప్రాజెక్టులను సందర్శించి జగన్ వైఫల్యాలను ప్రజలకు చంద్రబాబు తెలియజేస్తారన్న పార్టీ ప్రకటన జగన్ బృందానికి ఇంకా ముచ్చెమటలు పట్టిస్తోంది.

## షాక్‌కు గురైన వైసీపీ ఆంబోతులు

అంశాలవారీగా నాలుగు రోజులపాటు ప్రధాన రంగాలకు సంబంధించి జగన్ ప్రభుత్వ వైఫల్యాలను చంద్రబాబు ఎండ గట్టిన తీరుతో వైసీపీ సౌండ్ బాక్సులు అన్నీ మూగబోయాయి. ముఖ్యంగా...ఆయన వెల్ల డించిన వాస్తవాలు, వాదనా పటిమ, వయ సుతో నిమిత్తం లేకుండా ప్రదర్శించిన శక్తి తో అధికార గణం మైండ్బ్లాక్ అయిపో యాయి. చీటికి మాటికి రంకెలువేస్తూ, చంద్రబాబుపై వ్యక్తిగత దూషణలతోపాటు, బూతులకు పాల్పడే వైసీపీ అంబోతులు సైలెంట్ అయిపోయాయి.

మంగళవారంనాడు చంద్రబాబు రైతు బతకాలంటే జగన్ పోవాలని ధ్వజమెత్తినా వైసీపీ స్పందించలేదు. మరుసటిరోజు జగ న్‌రెడ్డిని రాయలసీమ ద్రోహి అన్నా సైలెం ట్‌గానే ఉండిపోయారు. వారి మౌనంతో తన ఆరోపణలను అంగీకరించారని చంద్ర బాబు వ్యాఖ్యానిస్తే మూడవ రోజు నీటి పారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు హడావిడిగా విలేఖరుల సమావేశం పెట్టారు.ప్రాజెక్టులవారీగా,ప్రాంతాలవారీగా చం ద్రబాబు వెల్లడించిన వాస్తవాలకు పాయిం ట్ వారీగా, డైరెక్టుగా స్పందించే సాహసం చేయకుండా... అవాకులు, చెవాకులతో చంద్రబాబు విమర్శలను దాటవేసే ప్రయ త్నం చేశారు.

ఈ ప్రయత్నంలో భాగంగా... చంద్ర బాబు 2014-19 కాలంలో ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు సాగునీటిపై రూ.68,000 కోట్లు ఖర్చు పెట్టారని, జగన్ ఇప్పటి వర కు రూ.27,000కోట్లు మాత్రమే వ్యయం చేశారని అంబటి అంగీకరించారు. అంటే... ఎంతో ప్రాధాన్యత కలిగిన సాగునీటి రంగంపై చంద్రబాబుచేసిన ఖర్చులో జగన్ ప్రభుత్వం కేవలం 39శాతమే ఖర్చు పెట్టిం దని ఆ శాఖ మంత్రే అంగీకరించటం విశే షం. గత ఐదేళ్లతో పోలిస్తే సాగునీటి రం గంపై ఖర్చును అంత భారీస్థాయిలో తగ్గిం చినప్పుడు ఆరంగాన్ని జగన్ నిర్వీర్యం చేశా దని చంద్రబాబు చేసిన వాదాన్ని అంగీ కరించినట్లే కదా!



# మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే బాబే సీఎం కావాలి!



(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పాలసీలు రూపొందించడానికి ప్రొఫెషనల్స్‌ని భాగస్వామ్యం చేస్తాం. వివిధ రంగాల నిపుణులను రాజకీయాల్లో ప్రోత్సహించేందుకే ప్రొఫెషనల్ వింగ్ ఏర్పాటుచేశాం, తద్వారా సమాజానికి మెరుగైన సేవ చేసే అవకాశం వస్తుంది.

### కూల్చివేతలతో మొదలైన విధ్వంసక పాలన

రాష్ట్ర విభజన ఆంధ్రులు కోరింది కాదు. కట్టుబట్టలతో మెడపట్టి బయటకి గెంటేశారు. ఆరోజు ప్రజలంతా చంద్రబాబు అయితేనే రాష్ట్రాన్ని బాగు చేయగలరని నమ్మారు. అందరినీ ఒప్పించి అమరావతిని రాజధానిగా ప్రకటించారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించారు. రాయలసీమని ఎలెక్ట్రానిక్స్ అండ్ ఆటోమొబైల్ హబ్‌గా తయారు చేశాం. విశాఖని ఐటీ హబ్‌గా తయారు చేశాం. టీడీపీ హయాంలో 6లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని వైసీపీ ప్రభుత్వమే శాసనసభ సాక్షిగా ప్రకటించింది. ఐటీ మంత్రిని చూస్తుంటే కోడి గుడ్డు గుర్తువచ్చే పరిస్థితి జగన్ పాలనలో వచ్చింది. జగన్‌కు ఐకూడి డిసార్డర్ అనే జబ్బు ఉంది. ఈ జబ్బు లక్షణం విధ్వంసం. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ విధ్వంస పాలవ ప్రారంభం అయ్యింది.

### కంపెనీలు రావాలంటే నమ్మకం కలిగించాలి

జగన్ తరిమేసిన కంపెనీలను తిరిగి తీసుకురావడం కష్టం. ఏపీలో ఉన్న కంపెనీలకు ముందు నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉంది. ముందు రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలు సంతోషంగా ఉంటేనే బయట వాళ్లు వస్తారు. అమర్ రాజా, రిలయన్స్, లులూ లాంటి కంపెనీలను తరిమేశాడు. లూలూ సంస్థ ఏపీలో తప్ప దేశంలో అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. నాలుగేళ్ళ 3 నెలల్లో ఒక్క మంచి కంపెనీ అయినా వచ్చిందా? చంద్రబాబు పాలనలో కియా, ఫాక్స్ కాన్ వచ్చాయి. జగన్ పాలన లో ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ లిక్కర్ కంపెనీలు వచ్చాయి.

### అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం!

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా పరిశ్రమలు తీసుకొస్తాం. ఉమ్మడి ప్రకాశం జిల్లాని ఫార్మా హబ్ గా తీర్చిదిద్దుతాం. ఏపీ బ్రాండ్ వాల్యూ పెంచే విధంగా కొత్త పాలసీలు ప్రకటిస్తాం.పరిశ్రమల స్థాపన ద్వారా 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తాం.ఏపీని ప్రమోట్ చెయ్యడానికి జగన్‌కి ఇష్టం లేదు. గూగుల్‌లో జగన్ పేరు కొడితే ఖైదీ నంబర్ 6093అని వస్తుంది. తన బండారం బయటపడుతుందనే ఎక్కడకీ వెళ్లడు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. కోర్టుల అభివృద్ధి కోసం నిధులు ఎక్కువగా కేటాయిస్తాం. జైలు భయంతోనే నూతన కోర్టుల నిర్మాణానికి జగన్ నిధులు కేటాయించలేదు. న్యాయవాదులకి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చర్యలు తీసుకుంటాం. టీడిపి అధికారంలోకి వచ్చిన న్యాయవాదులకు ప్రొఫెషనల్ ట్యాక్స్‌ని రద్దు చేస్తాం.

### విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశాడు!

జగన్ విద్యా వ్యవస్థను విధ్వంసం చేసాడు. నాడు- నేడు అని హడావిడి చెయ్యడం తప్ప విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోలేదు. సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్‌కి న్యాయం చేస్తాం. గతంలో ఉన్న విధానాన్నే కొనసాగిస్తాం. జగన్ ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు వేయకపోవడం వలన కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. దాదాపు 2లక్షల మంది విద్యార్థులు సర్టిఫికేట్లు అందక ఇబ్బంది పడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. వన్ టైం సెటిల్మెంట్ చేసి విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇప్పిస్తాం.విదేశీ విద్య బడుగుబలహీన వర్గాలకు వరం.అలాంటి పథకాన్ని జగన్ రద్దు చేసాడు.అప్పటికే విదేశాలు వెళ్లిన వాళ్ళు చాలా ఇబ్బందిపడ్డారు.అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీ విద్యను తిరిగి ప్రారంభిస్తాం.

### ఫైబర్ గ్రిడ్ తో మెరుగైన ఇంటర్నెట్

ఎన్నో కంపెనీలు ఇప్పుడు వర్క్ ఫ్రమ్ హెూం కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్తున్నాయి. అది ముందు గానే ఆలోచించి ఫైబర్ గ్రిడ్ పథకాన్ని చంద్రబాబునాయుడు ప్రారంభించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఫైబర్ గ్రిడ్ ద్వారా మెరుగైన ఇంటర్నెట్ సర్వీస్ అందిస్తాం. ఫైబర్ గ్రిడ్‌పై అనేక ఆరోపణలు చేసి ఒక్కఆధారం కూడా జగన్ చూపించలేకపోయారు. కంప్యూటర్ అన్నం పెడుతుందా అని అవహేళన చేసిన వాళ్లు ఇప్పుడు ఐటీ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. ముడిసరుకు దగ్గర నుండి పూర్తిస్థాయిలో ఉత్పత్తులు తయారీ మొత్తం ఏపిలో జరగాలనేది టీడీపీ లక్ష్యం. ఉద్యోగాలు కల్పనే ప్రామాణికంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పిస్తాం.ఎక్కువ ఉద్యోగాలు ఇస్తేఎక్కువ రాయితీలు ఇవ్వాలన్నది మా పాలసీ.

### ప్రైవేట్ టీచర్లను ఆదుకుంటాం!

ప్రైవేట్ స్కూల్స్ యజమానులను జగన్ ప్రభుత్వం వేధిస్తుంది. టీడీపీ అధికారంలోకి వచ్చినవెంటనే ప్రైవేట్ టీచర్లను కూడా ఆదుకుంటాం. జగన్‌పాలనలో ఒకే ఏడాదిలో 8లక్షల గ్యాస్ కనెక్షన్లు పక్క రాష్ట్రానికి మారిపోయాయి. అంటే నిరుద్యోగం ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. మెగా డీఎస్సీ దేవుడెరుగు...జాతీయ విద్యా విధానం పేరుతో జగన్ స్కూళ్లు మూసేస్తున్నాడు. టీచర్ పోస్టులు తగ్గిస్తున్నాడు. యూపీపీ ఎస్సీ తరహాలో ఏపీపీఎస్సీని బలోపేతం చేస్తాం. మెగా డీఎస్సీతో పాటు, పెండింగ్ ప్రభుత్వ పోస్టులు అని భర్తీ చేస్తాం. ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. కేజీ టూ పేజీ విద్యను ప్రక్షాళన చేస్తాం. జాబ్ రెడీ యూత్‌ని సిద్ధం చేస్తాం.

### హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరుపెడతాం!

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే హెల్త్ యూనివర్సిటీ కి తిరిగి ఎన్టీఆర్ పేరు పెడతాం. చంద్రబాబు సీఎంగా ఉండగా కడప జిల్లా కి వైఎస్ పేరు తొలగించలేదు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కోవిడ్ వారియర్స్ ని జగన్ ప్రభుత్వం మోసం చేసింది. వారిని ఆదుకునే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

### విశాఖను ఐటి రాజధానిగా చేస్తాం!

విశాఖని ఐటీ రాజధానిగా చేస్తాం. అదాని డేటా సెంటర్ తీసుకొస్తే జగన్ తరిమేశాడు. ఇతర రాష్ట్రాల వాళ్లు ఏపి వైపు చూసే విధంగా రాష్ట్రంలో ఐటి ని అభివృద్ధి చేస్తాం. టాక్స్ కట్టే వారిని వేధించే విధానాలు మారితే ఎక్కువ మంది ట్యాక్స్ కట్టడానికి ముందుకువస్తారు. ఇండియాలో టాక్స్‌లు తగ్గాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఎక్కువ పెట్టుబడులు వస్తాయి. ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమను అభివృద్ధి చేస్తాం.రాయితీలు అన్నిసమయానికి అందిస్తాం. ప్రభుత్వాలు మారినప్పుడు పాలసీలు మార్చేస్తే పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకురారు. పాలసీలు మెరుగు పర్చాలి తప్ప వ్యవస్థలను దెబ్బతీయ కూడదు.

### ముఖాముఖిలో ప్రొఫెషనల్స్ మాట్లాడుతూ...

సర్వశిక్షా అభియాన్ రిసోర్స్ పర్సన్‌గా ఉన్న వారికి అన్యాయం జరుగుతుంది. అన్ని పనులు మాతో పని చేయిస్తున్నారు. జగన్ ప్రభుత్వం జీఓ.65 తీసుకొచ్చి మాకు ఉద్యోగ భద్రత లేకుండా చేసి వేధిస్తుంది. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులకు కూడా ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారు. రాజకీయాల్లో ప్రొఫెషనల్స్‌ను భాగస్వాములను చేయండి. రాష్ట్రం వదిలి పెట్టి వెళ్లిపోయిన కంపెనీలు తీసుకురావడానికి చర్యలు చేపట్టండి. ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు పడక సర్టిఫికెట్లు రావడం లేదు. దాని వలన ఉద్యోగాలు రావడం లేదు. విదేశీ విద్య పథకం రద్దు చేయడం వలన ఎంతో మంది ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. మీరు అధికారంలోకి వస్తే మళ్లీ పథకాన్నిపునరుద్ధరించండి. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఫైబర్ నెట్ ఉండేది. ఇప్పుడు ఇంటర్నెట్ సర్వీస్ ఇవ్వకపోడవడంతో వర్క్ ఫ్రమ్ హెూం కి అవకాశం లేకుండా పోయింది.

### ప్రైవేట్ టీచర్లను ఆదుకోండి!

ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లను కూడా ప్రభుత్వం ఆదుకోవాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ అని జగన్ మోసం చేసాడు. కోవిడ్ టైం లో పనిచేసిన డాక్టర్లు, వైద్య సిబ్బందికి జీతాలు ఇవ్వలేదు. ఉద్యోగాలు కల్పిస్తాం అని ఇచ్చిన హామీ కూడా జగన్ ప్రభుత్వం నిల బెట్టుకోలేదు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న వారిని వెనక్కి తీసుకురావడానికి చర్యలు తీసుకోండి. టాక్స్‌కట్టే వారినే ప్రభుత్వం వేధిస్తుంది. అడ్వకేట్లు అనేక ఇబ్బందులు పడుతున్నాం. న్యాయవాదులకు రక్షణ లేదు.








# అద్దంకిలో ప్రభజనంగా మారిన యువగళం

- మేదరమిట్లలో మాస్ జాతర... ఉప్పొంగిన ప్రవాహం
- దారిపొడవునా యువనేతకు ప్రజల బ్రహ్మరథం
- నేడు అద్దంకి పాతబస్టాండు సెంటర్లో బహిరంగసభ



అద్దంకి: అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 169వ రోజు అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. తొలుత గుండ్లాపల్లి క్యాంప్ సైట్ లో నిర్వహించిన సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో 2వేల మంది అభిమానులు యువనేతతో ఫోటోలు దిగారు. అనంతరం పాదయాత్ర ప్రారంభం కాగా, కనీవినీ ఎరుగని రీతిలో అద్దంకి ప్రజలు యువనేత నారా లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారు. దారిపొడవునా వేలాది మంది ప్రజలు యువనేతను చూసేందుకు భారీగా తరలిరావడంతో ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది. అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ నేతృత్వంలో తిమ్మనపాలెంవద్ద యువనేతకు అపూర్వ స్వాగతం లభించింది. భారీగజమాలలతో యువనేతను సత్కరించారు. బాణాసంచా మోతలు, కార్యకర్తల కేరింతలతో ఆప్రాంత మారుమోగింది. పాదయాత్ర మేదరమెట్ల చేరుకోగానే మాస్ జాతరతో యువగళం జనప్రవాహంగా మారిపోయింది. లోకేష్ ని చూసేందుకు భారీగా జనం తరలిరావడంతో రోడ్లన్నీ జామ్ అయ్యాయి. మహిళలు, యువత, వృద్ధులు పెద్దఎత్తున తరలివచ్చారు. అందరినీ అప్యాయంగా పలకరించి వారి తో ఫోటోలు దిగుతూ ముందుకు సాగారు. వివిధ వర్గాలు చెప్పిన సమస్యలను సావధానంగా విన్న యువనేత మరికొద్దిరోజుల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని చెప్పి ముందుకు సాగారు. మేదరమెట్లలో వేలాదిప్రజలు యువనేతకు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. 169వరోజున యువనేత లోకేష్ 16 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2232.1 కి.మీ.ల మేర పూర్తయింది.





ఆదివారం సాయంత్రం అద్దంకి పాతబస్టాండు వద్ద నిర్వహించే బహిరంగసభలో లోకేష్ ప్రసంగించనున్నారు.

## నాయకులు వస్తూ, పోతూ ఉంటారు...

# కార్యకర్తలే శాశ్వతం!



- ఈసారి మనం గెలుపుపై కాదు... మెజారిటీపైనే దృష్టిపెట్టాలి
- జగన్ పని అయిపోయింది...రాబోయే 9నెలలే కీలకం!
- నిత్యం ప్రజల్లో ఉండి అరాచకపాలనపై చైతన్యం తీసుకురండి
- పర్చూరు నియోజకవర్గ సమావేశంలో యువనేత లోకేష్

గుండ్లాపల్లి: ఎండా, వానను తట్టుకుని 2200కి.మీ. పాదయాత్ర పూర్తి చేశాను, 5కోట్ల మంది ప్రజల ఆశీస్సులు, టీడీపీ కుటుంబసభ్యుల ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపిస్తోందని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గుండ్లాపల్లి క్యాంప్‌సైట్‌లో పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ కార్యకర్తలకు ఇబ్బంది వస్తే నేరుగా పార్టీనే స్పందిస్తోంది. ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తలకు సంక్షేమ నిధితో పాటు బీమా కల్పించాం. జిల్లాలో పెద్దాయన అని చెప్పుకుని తిరిగిన వ్యక్తి పార్టీ మారారు... కానీ కార్యకర్తలు మారలేదు. నాయకులు వస్తూ పోతుంటారు, కార్యకర్తలే శాశ్వతం. గత నాలుగేళ్లలో ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు... అక్రమ కేసులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రం సరైన దారిలో లేదు. రాబోయే తరాలు బాగుండాలంటే చంద్రబాబు సీఎం అవ్వాలి. మొదట టీడీపీ శ్రేణులపై దాడులు చేశారు, తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు చేశారు, ఇప్పుడు ఏకంగా పోలీసులపై కూడా దౌర్జన్యాలు చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా తొమ్మిది నెలల సమయం ఉంది. అందరం కలసి పోరాడి పార్టీని అధికారంలోకి తీసుకురావాలి. పని చేసేవాళ్లను ప్రోత్సహిస్తా. మన బూత్..మన భవిష్యత్ కార్యక్రమం ద్వారా అందరూ ప్రతి బూత్ వారీగా పార్టీకి మెజార్టీ తీసుకురండి, మీ భవిష్యత్ నేను చూసుకుంటా.

### పర్చూరులో మళ్లీ పసుపుజెండా ఎగరాలి!

పర్చూరులో మళ్లీ టీడీపీ జెండా ఎగరాలి..ఏలూరి సాంబశివరావును భారీ మెజార్టీతో గెలిపించాలి. ప్రభుత్వ ఎదురుదాడులను పర్చూరు ప్రజలు ఎదుర్కొన్నారు. పర్చూరు ప్రజలు చాలా తెలివైన వాళ్లు. ఈ సారి మనం గెలుపుపై కాదు..మెజారిటీపై దృష్టి సారించాలి. క్లస్టర్, బూత్, యూనిట్, మండల అధ్యక్షులు కలసి పని చేయాలి. వారానికి 5 రోజులు... రోజుకు 2 గంటలు కష్టపడండి. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, పెట్రోల్, గ్యాస్ ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందడం లేదు.

### ప్రతిగడప తలుపు తట్టండి!

మనం మహాశక్తి కార్యక్రమం తీసుకొచ్చాం... అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అమలు చేస్తాం. ప్రతి ఇంటి తలుపు తట్టండి..చివరి ఓటు పడే వరకూ కాపలా కాయాలి. నేను పాదయాత్ర ప్రారంభించినప్పుడు అడ్డుకుంటామని అన్నారు... కానీ కార్యకర్తలు వైసీపీ వాళ్లకు బుద్ధి చెప్పారు. పలానా వ్యక్తి ఓటే వేయరు అని అనుకోవద్దు..ఒకటికి పదిసార్లు తిరగండి. మంగళగిరిలో ఓడిపోయానని నేను వదిలి వెళ్లలేదు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నాను. మిమ్మల్ని అక్రమంగా ఇబ్బంది పెట్టిన వారిని నేను వదిలిపెట్టను. మీకు ఏలూరి సాంబశివరావు అండగా ఉంటాడు. ఈ 9 నెలల సమయం చాలా కీలకం. జగన్ పనైపోయిందన్న భావనలో వైసీపీ కార్యకర్తలున్నారు. జగన్ తీరు నచ్చక టీడీపీకి ఓటేయడానికి వైసీపీ కార్యకర్తలు కూడా సిద్ధంగా ఉన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి జగన్ అరాచకపాలనపై చైతన్యం తీసుకురండి.



## శిథిలావస్థకు రిజర్వాయర్

### కొరిశపాడు ఎత్తిపోతల బాధితులు

అద్దంకి నియోజకవర్గం మేదరమిట్లలో కొరిశపాడు ఎత్తిపోతల పథకం బాధితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి ప్రకాశంజిల్లాలో 2007లో రాజశేఖరరెడ్డి కొరిశపాడు ఎత్తిపోతల పథకాన్ని రూ.177కోట్లతో చేపట్టారు. 2010కి ఈ ప్రాజెక్టు పూర్తికావాల్సిఉన్నా, సకాలంలో పూర్తికాలేదు. ఈ ప్రాజెక్టు క్రింద 8 గ్రామాల్లోని 20వేల ఎకరాలకు సాగు, తాగునీరు అందాల్సి ఉంది.ఈ పథకంపై రూ.85కోట్లు ఖర్చు చేసి 60శాతం పనులు పూర్తిచేశారు.రిజర్వాయర్ భూసేకరణ సమస్య ఇప్పటికీ కోర్టు పరిధిలో పెండింగ్ లో ఉంది. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం విషయం కూడా కోర్టులో ఉంది. ప్రాజెక్టు పనులు అర్థంతరంగా ఆగిపోవడంతో రిజర్వాయర్ శిథిలావస్థకు చేరింది.కొంతమంది ప్రాజెక్టులోని మట్టిని అక్రమంగా తవ్వకుపోతున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టును పూర్తిచేయాలని కోరుతున్నాం.

### కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిచేస్తాం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, వనరులపై రూ.68,294 కోట్లు ఖర్చుచేస్తే, జగన్ వచ్చాక అందులో నాలుగోవంతు కూడా ఖర్చుచేయలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ముంపు బాధితుల సమస్య పరిష్కరించి, కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిచేస్తాం. వైసీపీ దొంగలు రిజర్వాయర్‌ను సైతం వదలకుండా అక్రమ మట్టితవ్వకాలను జరపడం దారుణం. రిజర్వాయర్‌లో అక్రమ మట్టి తవ్వకాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.









## డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు:

**తిమ్మనపాలెం దళితులు**

అద్దంకి నియోజకవర్గం తిమ్మనపాలెం దళితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. మురుగునీరు ఎక్కడికక్కడ పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. దోమల బెడద అత్యధికంగా ఉండడంతో అనారోగ్యం పాలవుతున్నాం. మా ప్రాంతంలో వాటర్ ట్యాంకు నిర్మించి, కుళాయిల ద్వారా నీరు ఇవ్వాలి. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు వాగు వైపు ఉండదంతో ముంపుకు గురవుతోంది. నివాసయోగ్యంగా ఉండే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలి. మా దళితవాడలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మించాలి. గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి. హరిజనవాడలో విద్యుత్ స్తంభాలు తక్కువ ఎత్తులో ప్రమాదం పొంచివుంది. కొత్త స్తంభాలు వేసి తీగలు తగలకుండా చర్యలు తీసుకోవాలి.

**తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల సమస్యలన్నీ పరిష్కరిస్తాం**

జగన్ అధికారంలోకి వచ్చాక దళితుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఎస్సీల సంక్షేమానికి ఖర్చుచేయాల్సిన సబ్‌ప్లాన్ నిధులు రూ.28,147కోట్లు దారిమళ్లించాడు. గత ప్రభుత్వంలో దళితుల సంక్షేమానికి అమలుచేసిన 27 పథకాలు రద్దుచేసి,తీరని అన్యాయం చేశాడు. సెంటుపట్టా పేరుతో రూ.7 వేల కోట్లు దోచుకుని పనికిరాని స్థలాలను పేదలకు అంటగట్టారు. ఎస్సీ కాలనీల్లో గతనాలుగేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన దాఖలాలు లేవు. గత ప్రభుత్వహయాంలో దళితవాడల నుంచే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం. టిడిపి అధికారంలోకి వచ్చాక తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ,విద్యుత్ స్తంభాల సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ప్రతిపేదవాడికి పూర్తి మౌలిక సదుపాయాలతో ఇళ్లస్థలాలతో పాటు పక్కా ఇళ్లునిర్మిస్తాం. ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేసి, స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.

## సాగునీరందక ఇబ్బందులు:

**కొరిశపాడు మండల రైతులు**

అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండల రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొరిశపాడు మండలంలోని 8గ్రామాలు వర్షాధారంపైనే అధారపడ్డాయి. వ్యవసాయానికి నీరు అందక ఇప్పటికే చాలా నష్టపోయాం. 1997లో రైతులకు నీరు అందించేందుకు గుండ్లకమ్మ నదిపై ఎత్తిపోతల పథకం నిర్మించారు. అప్పట్లో పథకం కరెంటుబిల్లును ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఎత్తిపోతల పథకం క్రింద 4,750 ఎకరాల్లో సన్న, చిన్నకారు రైతుల భూములకు నీరు అందేది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని నీరు గార్చారు. ప్రభుత్వం కరెంటు బిల్లులు చెల్లించకపోవడంతో లిఫ్ట్ ఇరిగేషన్ శిథిలావస్థకు చేరింది. నీరు లేక పశుసంపద,పాడి పరిశ్రమ దెబ్బతింది. వ్యవసాయ భూములు బీడు భూములుగా మారిపోయాయి.

**గుండ్లకమ్మపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరిస్తాం**

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. జగన్ సర్కారు నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య డ్యామ్, పులిచింతల గేట్లు, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయాయి. గత టిడిపి హయాంలో ఇరిగేషన్‌పై రూ.68,294కోట్లు ఖర్చుచేశాం. చిన్ననీటి వనరుల అభివృద్ధికి నీరు-ప్రగతి కింద 18,265 కోట్లు వెచ్చించాం. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టడం, లిఫ్ట్ ఇరిగేషన్ లకు విద్యుత్ సరఫరాచేయలేని దివాలాకోరు ప్రభుత్వం జగన్ రెడ్డిది. మేం అధికారంలోకి వచ్చాక గుండ్లకమ్మ ప్రాజెక్టుపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరిస్తాం. కరెంటు బిల్లును గతంలో ప్రభుత్వమే భరించిన విధంగా భరించేలా చర్యలు చేపడతాం. రైతులకు సాగునీరు అందించడంతో పాటు పశుసంపదను అభివృద్ధి చేసుకునేందుకు సహాయసహకారాలు అందిస్తాం.



# సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి : తిమ్మనపాలెం గ్రామస్తులు

అద్దంకి నియోజకవర్గం తిమ్మనపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో ఎన్.హెచ్-16 ఇరువైపులా డివైడర్ లేకుండా మూతవేశారు. నాలుగు గ్రామాలకు కలిపి ఒకే హైస్కూల్ హైవేకి పడమర వైపు ఉంది. హైస్కూల్ వద్ద డివైడర్ మూసివేయడంతో విద్యార్థులు రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. హైవే విస్తరణ సమయంలో మా గ్రామం వద్ద డ్రైనేజీలు నిర్మించలేదు. టీడీపీ పాలనలో నిలిచిపోయిన సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి. బీసీ కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మించాలి. ఓసీ, బీసీ పేదవారికి ఇళ్ల స్థలాల సమస్య ఎక్కువగా ఉంది. పరిష్కరించాలి. మా గ్రామ శ్మశానానికి ప్రహరీ నిర్మించి, గేటు ఏర్పాటు చేయాలి. అంగన్వాడీ స్కూలు నిర్మించి చిన్న పిల్లలకు తిమ్మనపాలెం గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తాం

బిసిల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన రూ.75,760 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించిన బిసి ద్రోహి జగన్‌రెడ్డి. కాంట్రాక్టర్లకు రూ.1.30 లక్షల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో



దివాలాకోరు ప్రభుత్వాన్ని చూసి ఎవరూ ముందుకు రావడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తిమ్మ నపాలెం గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తాం. గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తిచేస్తాం. బీసీ కమ్యూనిటీ హాలు నిర్మాణం, శ్మశానవాటిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. ఇల్లులేని ప్రతి పేదవాడి ఇల్లు నిర్మించి ఇస్తాం.

# వెయ్యికుటుంబాల జీవనోపాధి దెబ్బతింది: హార్టీకల్చర్ రైతులు



అద్దంకి అండర్ పాస్ వద్ద పిచికలగుడిపాడు, కుర్రవానిపాలెం గ్రామాల ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2014-19 మధ్య పిచికలగుడిపాడు, కుర్రవానిపాలెం గ్రామాల పరిధిలో వెయ్యి ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగుచేశాం. గత ప్రభుత్వ హయాంలో కూరగాయల సాగులో మా గ్రామాలు రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలచాయి. అప్పట్లో 90 శాతం సబ్సిడీపై డ్రిప్‌ఇరిగేషన్, స్ప్రింక్లర్లను మాకు అందించారు. కూరగాయల సాగు కోసం 120 ఎకరాల్లో పర్మినెంట్ పెండాల్స్, 45ఎకరాల్లో తాత్కాలిక పెండాల్స్‌ను రూ.1.5కోట్లతో ఏర్పాటు చేశారు. జలసిరి పథకం కింద 138బోర్లు, సోలార్ పంపు సెట్లు 90శాతం సబ్సిడీపై అందించారు. రైతులకు రవాణాకు అనువుగా రూ.9కోట్లతో తారురోడ్డు కూడా నిర్మించారు. గతంలో మా రెండు గ్రామాల్లో 700మంది ఉపాధి పొందేవారు. జగన్ ప్రభుత్వం వచ్చాక పండించిన పంటకు గిట్టుబాటు ధర, సబ్సిడీ ప్రోత్సాహకలు లేకపోవడంతో ఉద్యానపంటలు సాగుచేయలేక ఇతర పనుల్లోకి వెళ్తున్నాము. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మా రెండు గ్రామాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యి కుటుంబాల జీవనోపాధి దెబ్బతింది. మీరు అధికారంలోకి వచ్చాక గతంలో మాదిరి సబ్సిడీలు, మద్దతుధరలు అందించి ఆదుకోండి. మా ప్రాంతంలో కూరగాయలు పండించే రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డు, కోల్డ్ స్టోరేజి ఏర్పాటు చేయండి.

**డ్రిప్, ఇతర సబ్సిడీలన్నీ పునరుద్ధరిస్తాం**

రాష్ట్ర జనాభాలో 70శాతంమందికి పైగా ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయరంగాన్ని జగన్ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసింది. జగన్మోహన్ రెడ్డి అనాలోచిత విధానాలు, అవగాహన రాహిత్యం కారణంగా గత నాలుగేళ్లుగా రాష్ట్రరైతాంగం అప్పుల ఊబిలో చిక్కుకుంది. దేశం మొత్తమ్మీద అప్పుల్లో ఏపీ రైతాంగాన్ని నెం.1 స్థానంలో నిలిపి ఘనత జగన్ ప్రభుత్వానిదే. రైతు ఆత్మహత్యల్లో 3వస్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వస్థానానికి చేర్చారు.

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగానికి గతంలో అందజేసిన డ్రిప్, ఇతర సబ్సిడీలన్నీ పునరుద్ధరిస్తాం. వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు చేపడతాం. ఉద్యానవన రైతులు పంటలను నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజిల నిర్మాణానికి సబ్సిడీలను అందజేస్తాం.

# 400మంది అర్హులకు ఇంటి పట్టాలు రావాలి: దేనువకొండ పునరావాస కాలనీ ప్రజలు

అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గం ఆర్.కె.పురం గ్రామంలోని దేనువకొండ పునరావాస కాలనీ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దేనువకొండగ్రామం గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామం. మాకు అద్దంకి పట్టణానికి 5కి.మీ.ల దూరంలో పునరావాస కాలనీ ఇచ్చారు. మా కాలనీలో సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో సమస్యలతో సతమతమవుతున్నాము. కాలనీలో వాటర్ ట్యాంకు నిర్మించి 13సంవత్సరాలైంది, ఇప్పటి వరకు నీటిసరఫరా లేదు.

మా గ్రామంలో ఇంకా 400మంది అర్హులకు ఇంటి పట్టాలు ఇవ్వాల్సి ఉంది. రాజకీయ కారణాలతో సామాజిక, ఆర్థిక సర్వేలో కొన్ని కుటుబాలను తొలగించారు. దీనివల్ల పట్టాలు రానివారు ఇంకా ముంపు గ్రామంలోనే ఉంటున్నారు.

ఇంటిపట్టాలు మంజూరు చేసిన వారికి కూడా ఇంకా గృహనిర్మాణశాఖవారు ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదు. శివాలయం నిర్మించి పదేళ్లుగా విగ్రహప్రతిష్టచేయకుండా పాడు బెట్టారు. గ్రామదేవతల అలయాల నిర్మాణం కూడ చేపట్టలేదు. పునరావాస కాలనీ సమీపంలో మాకు ప్రస్తుతం ఎటువంటి భూములు లేవు. చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మా ప్రాంతంలో పరిశ్రమలుఏర్పాటుచేసి ఉపాధి కల్పించాలి. మాకాలనీలో ఎస్సీ,ఎస్టీ,బిసిలకు కమ్యూనిటీ హాలు నిర్మించాలి. గ్రామస్తుల వైద్య అవసరాల కోసం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి.

**ఇళ్లస్థలాలతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తాం**

ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టే సమయంలో ముంపు బాధితులకు అర్‌అండ్‌అర్ ప్యాకేజి ఇచ్చిపునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. దేనువకొండ బాధితులకు ఇప్పటికీ అర్హులకు ఇళ్లపట్టాలు, ఇళ్లనిర్మాణం చేపట్టకపోవడం అన్యాయం. పునారావాసం విషయంలో కూడా పార్టీలు, కుల మతాలు చూడటందారుణం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ముంపు బాధిత ప్రజలందరికీ ఇళ్ల స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తాం. ఆర్‌కె.పురం పునారావస కాలనీలో సౌకర్యాలతోపాటు ఆలయ నిర్మాణం,కమ్యూనిటీ హాలు,హెల్త్ సెంటర్ నిర్మాణాలను పూర్తిచేస్తాం. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.





# మాచర్లలో హద్దు మీరుతున్న పిన్నెల్లి

- ప్రత్యర్థి పార్టీలు ఉండకూడదనేలా దాడులు, దౌర్జన్యాలు
- ఆయన చెప్పిందే వేదం. చేసిందే శాసనం
- మాచర్లను మడతెట్టేసి.. వందల కోట్లు కొల్లగొట్టిన పిన్నెల్లి
- యథేచ్ఛగా భూకబ్జాలు... ఊరూవాడా పీఆర్‌కే ట్యాక్స్ వసూళ్లు
- నాలుగేళ్లలో రూ.1200కోట్లు స్వాహా



## అధికారం అండతో అడ్డగోలుగా భూకబ్జాలు

ప్రజలు ఇచ్చిన అధికారాన్ని, తన అక్రమ మార్జనకు యథేచ్ఛగా వాడుకుంటున్నారు. పదితరాలకు సరిపడా పోగేస్తూ, మూడు దోపిడీలు, ఆరు కబ్జాలతో దందాలు సాగిస్తున్నారు. భూ దందాలు, కబ్జాలతో వందల కోట్లు కొట్టేశారు. నియోజకవర్గంలో ఖాళీ జాగా కనిపిస్తేచాలు, దాన్ని తనపరం చేసుకునే వరకు నిద్రపోరు. తన చేతికి మట్టి అంటకుండా, అనుచరులు, అమ్యామ్యా గాళ్ల సాయంతో భూములు, స్థలాలు అన్నీ తనవి చేసుకుంటారు. వాటికి సంబంధించిన వారు ఎవరైనా ఎదురు తిరిగినా, ఇదేమిటని ప్రశ్నించి నావారి శాల్తీ సాగర్ కాలువలోనో, క్వారీ గుంతల్లోనో ఉంటుంది అన్నది స్థానికుల మాట. గతంలో నాగార్జున సాగర్ నిర్వాసితులకు ప్రభుత్వం ఎయిర్‌స్ట్రిప్ పక్కన భూములు కేటాయించింది. వాటా మీద కన్నేసిన ఎమ్మెల్యే 200ఎకరాలు కబ్జా చేశారు. వైసీపీ ప్రభుత్వం మలేషియా కంపెనీకి 50ఎకరాలు కేటాయిస్తే ఎమ్మెల్యే అక్రమించుకున్నారు. తనకు ఇవ్వాల్సింది ఇస్తేనే భూములు విడిచి పెడతానంటున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన ఒకమాజీ ఎమ్మెల్యే రాయబారం నడిపినా ఫలితం లేకపోయింది.

## మాచర్ల మాఫియా...

అక్కడ చట్టాలు ఆయనకాళ్లకు మొక్కుతున్నాయి. శాఖ ఏదైనా సరే అధికారులందరూ ఆయనను జీ హుజూర్ అనాల్సిందే. సినిమాల్లో చూపించినట్లుగా ఆయన అనుమతి లేకుండా పిట్టకూడా కదలదు. ఒక్క మాటలో చెప్పాలంటే అదో అనాగరిక, అటవిక రాజ్యం. దారుణ హత్యలు, ప్రత్యర్థి పార్టీల వారిని ఊళ్ల నుండి వెళ్ల గొట్టడం, ఇళ్లు, దుకాణాలు తగలబెట్టడం అక్కడ నిత్యకృత్యం. ఎవరైనా ఎదురు తిరిగి ప్రశ్నిస్తే చంపి పాతరేయడమే. అక్కడ ఆయన చెప్పిందే వేదం. చేసిందే శాసనం.ప్రభుత్వ భూములైనా, ప్రైవేటు భూములైనా సరే ఆయన కన్ను పడితే కబ్జా కావాల్సిందే. ఆయనే పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి. గ్రానైట్ లోడ్‌తో వెళుతున్న లారీ ఆ నియోజకవర్గం దాటాలంటే పీఆర్‌కే ట్యాక్స్ కట్టాల్సిందే. మద్యం నుంచి మట్టి వరకు, దుకాణాల నుంచి ఫ్యాక్టరీల వరకు,రియల్ ఎస్టేట్ వెంచర్ల నుంచి అపార్ట్‌మెంట్ల నిర్మాణం వరకు, నర్సరీ యజమానుల నుంచి,ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్ల వరకూ..అందరూ ఈ పీఆర్‌కే ట్యాక్స్ చెల్లించాల్సిందే. బయటివారికి ఈ ట్యాక్స్ పేరు కొంచెం కొత్తగా ఉండొచ్చు.కానీ మాచర్ల నియోజకవర్గ ప్రజలకు,పక్కనే ఉండే గురజాల వాసులకు మాత్రం ఇది బాగా తెలిసిన పదం. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ట్యాక్స్(పీఆర్‌కే ట్యాక్స్).దాన్నే పల్నాడు ప్రజలు ప్రజల్ని రాచిరంపానపెట్టి వసూలు చేసే ట్యాక్స్‌గా కూడా చెప్పుకుంటారు. దోపిడీ,లూటీ,కబ్జాలు, దందాలనే నాలుగు చక్రాలపై పిన్నెల్లి మాచర్ల నియోజకవర్గాన్ని పాలిస్తున్నారు. బెదిరించి, వినకపోతే వేధించి, వీలుకాకుంటే చంపేయడమే పిన్నెల్లి నైజం. పార్టీలు, కుల, మతాలకు అతీతంగా టీడీపీప్రభుత్వం సంక్షేమపథకాలు అందిస్తే, పీఆర్కే ప్రతిపథకానికి రేటుకట్టారు. ఇలా ఈ నాలుగేళ్లలో దాదాపు రూ.1200 కోట్లు దోచుకున్నారు. ఈమొత్తం పైకి కనిపిస్తున్నదే.లోగుట్టు పెరుమాళ్లకెరుక అన్నట్లు ఆర్కే అవినీతి,అక్రమార్జన జగనాసురుడికే తెలియాలి. సహజవనరులు పుష్కలంగా ఉన్నా,పక్కనే కృష్ణానది ఉన్నా నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ధ్యాసఉండదు. దొరికినంత వరకు దోచుకోవడమే అయన పని.

### తమ్ముడి చేతుల్లో మద్యం వ్యాపారం

నియోజకవర్గంలో మద్యం వ్యాపారాన్ని ఎమ్మెల్యే తమ్ముడు వెంకట్రామిరెడ్డి చేతుల్లో పెట్టారు. అయన ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ మూడునుంచి నాలుగు వరకు బెల్టు షాపులు నడుస్తున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాల్లోని మద్యం ముందు ఆయనకు చేరుతుంది. అక్కడి నుండే బార్లకు, బెల్టు షాపులకు పంపిస్తారు. ఒక్కో సీసాపై 60 నుంచి 120రూపాయల వరకూ మిగుల్చు కుంటున్నారు. నెంబరు ప్లేట్లులేని వాహనాల్లో తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం తెచ్చి మాచర్లలోని బార్లు,వైన్ షాపుల్లో విక్రయిస్తూ నెలకు రూ.5కోట్ల చొప్పున, సంవత్సరానికి రూ.60 కోట్ల వరకు ఆర్కే అర్జిస్తున్నారు. మాచర్లలో గ్రీన్ పార్క్, వెంకటేశ్వర పబ్‌తో పాటు 7కు పైగా బార్‌లను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులే నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ బెల్టు షాపులు కనిపిస్తాయి.చివరికి ప్రసిద్ధ నిదానంపాటి అమ్మవారి ఆలయ సమీపంలోనూ దుకాణాల్లో మద్య పీసాలు వేలాడగట్టి అమ్ముతున్నారు.తాగుబోతులు మందులో తినే చిన్నాచితకా పదార్థాల్ని కూడా రూ.100కు తక్కువ కాకుండా అమ్ముతున్నారు.

### ప్రతి స్టేషన్‌లోనూ ఎమ్మెల్యే మనుషులు

నియోజకవర్గంలోని ప్రతి పోలీసుస్టేషన్ లోనూ ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యే మనుషులు హోంగార్డులుగా ఉన్నారు. అక్కడకి ఎవరొస్తున్నారు, ఏంజరుగుతోంది అనే సమాచారం నిమిషాల్లో ఎమ్మెల్యేకి చేరుతుంది. సీఐలు, ఎస్ఐలు కూడా ఆయనకు తెలియకుండా ఏమీ చేయరు. వైసీపీ వాళ్లు చేసేది అన్యాయమైనా సరే అడ్డగోలుగా వెనకేసుకొస్తారు. ప్రతిపక్షాలపై దాడులు జరిగినా వాళ్లపైనే ఎదురు కేసులు పెడతారు.తలలు పగిలి టీడీపీ వాళ్లు పోలీసు స్టేషన్‌కు వస్తే వాళ్లపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేస్తారు.

### దేవుళ్లకే శఠగోపం

మాచర్ల నియోజకవర్గంలో దేవుళ్ల భూములకు రక్షణలేకుండా పోయింది. వక్ఫ్, చర్చి, దేవాలయాల భూములను ఎమ్మెల్యే అనుచరులు అన్యాక్రాంతం చేశారు. పాత బజార్‌లో ఉన్న ఆంజనేయస్వామి గుడికి చెందిన 2ఎకరాల భూమిని కూడా మింగేశారు.

### బ్యాంకులకు రూ.80కోట్ల టోకరా...

ప్రజల్ని పీల్చిపిప్పి చేయడమే కాదు, బ్యాంకుల్ని కూడా మోసంచేసిన ఘనచరిత్ర పిన్నెల్లిది. ఆయన మోసాలు చూస్తే పేరు మోసిన మోసగాళ్లుకూడా నోరెళ్ల బెట్టాల్సిందే. వెల్దుర్తి గ్రామంలో మల్లుస్వామి అనే వైసీపీ నేతను అడ్డుపెట్టుకుని సుమారు 1500ఎకరాల భూమిని రైతులకు తెలియ కుండా పేర్లు మార్చి గంటల వ్యవధిలో బ్యాంకుల నుంచి రుణాలు పొంది, తిరిగి ఆభూములను రైతులపేర్ల మీదకు మార్చి ఏమీ తెలియని పత్తిత్తులా పిన్నెల్లి వ్యవహరించారు. ఇలా బ్యాంకులను, రైతులను మోసం చేసి సుమారు రూ.70కోట్లు ఆర్జించారు.వెల్దుర్తి మండలం మందాది కానాగు సమీపంలో ఎస్సీలకు చెందిన పట్టాలను కూడా పేర్లుమార్చి, బ్యాంకుల్లో తాకట్టు పెట్టి కోట్ల రూపాయల రుణాలు తీసుకొని బ్యాంకులకు పంగనామాలు పెట్టారు.

### వాగులు... వంకలు అన్నీ స్వాహాలే

మాచవరం మండలం పిన్నెల్లిలోని నల్ల చెరువులో ఎస్సీలకు చెందిన భూముల్లో పెద్ద ఎత్తున అక్రమమైనింగ్ చేస్తూ అడ్డొచ్చిన వారిపై పిన్నెల్లి అనుచరులు దాడులకు పాల్పడుతున్నారు. కండ్లకుంట్ల,వెల్దుర్తి మండలాల్లో యథేచ్ఛగా కంకర తవ్వుతున్నారు. చెరువులను, కొండల్ని మాయంచేస్తున్న పిన్నెల్లి,అక్రమ మైనింగ్ ద్వారా ఏటా రూ.40కోట్లు వెనకేస్తున్నారు.

### తురకా కిషోర్‌కు వసూళ్ల బాధ్యతలు

మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పని చేసిన తురకా కిషోర్‌కు నియోజకవర్గ వ్యాప్తంగా గుట్కా సరఫరా బాధ్యతలు అప్పగించారు. అతను ఇతర రాష్ట్రాల నుంచి, గుట్కాను తీసుకొచ్చి నియోజకవర్గమంతా సరఫరా చేస్తున్నాడు.పట్టణంలో ఖాళీజాగాలను గుర్తించే బాధ్యత కూడా కిషోర్‌కే అప్పగించారు. గుట్కాసరఫరా ముసుగులో ఈ స్థలం.. ఆ స్థలం అని కనపడిన దానికల్లా టిక్‌లు పెడుతుంటారు. మాచర్ల మున్సిపాలిటీలో జరిగే ప్రతిపనికి కాంట్రాక్టర్ల దగ్గర నుంచి డబ్బులు వసూలుచేసే బాధ్యత కిషోర్‌దే.

### గ్రానైట్ లారీలనూ వదల్లేదు

బాపట్ల, ప్రకాశం, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి తెలంగాణకు గ్రానైట్ తరలించే లారీలు మాచర్ల మీదుగానే వెళ్లాలి. లారీకి రూ.12వేలచొప్పున పీఆర్కేకి ట్యాక్స్ చెల్లించాలి. లేదంటే అధికారులు దాడులు చేసి లక్షల్లో జరిమానాలు విధిస్తారు. ఎమ్మెల్యేకు 12వేల రూపాయలుకడితే ఎన్ని అవకతవకలున్నా లారీ సాఫీగా వెళ్లిపోతుంది. ఈ విధంగారోజుకు 10లక్షల రూపాయల చొప్పున ఏడాదికి రూ.36కోట్ల మేర ఇందులో వెనకేసు కుంటున్నారు. ఈ బాధ్యతను ఎమ్మెల్యే బంధువు శివతేజరెడ్డికి అప్పగించారు.

### సిమెంటు ఫ్యాక్టరీలనూ వదల్లేదు

వెనుకబడిన మాచర్ల నియోజకవర్గంలో ఉపాధి కల్పించే సిమెంటు ఫ్యాక్టరీలను కూడా పీఆర్‌కే వదల్లేదు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయకముందే పరాశక్తి సిమెంటుకు చెందిన ధర్మారెడ్డిపై దాడిచేసి పీఆర్‌కే ట్యాక్స్ వసూలు చేశారు. సిమెంటు ఫ్యాక్టరీలో ట్రాన్స్‌పోర్ట్, లేబర్, యాష్.. ఇలా అన్ని కాంట్రాక్టులు పీఆర్‌కే అనుచరులకు ఇవ్వాల్సిందే.

### మరో దండుపాళ్యం కండ్లకుంట్ల గ్యాంగ్

ఆధారాలు దొరకకుండా హత్యలు, దాడులు,కబ్జాలు చేయడంలో దిట్ట.తన చేతికి మట్టి అంటకుండా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సొంత గ్రామమైన కండ్ల కుంట్లలో కొంత మందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి అన్ని అరాచకాలకు, అనైతిక పన్నుకు వీళ్లను వాడుతూ ఉంటారు. వీళ్ల అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉంటాయి. దండుపాళ్యం గ్యాంగ్ దారుణాలు, అరాచకాలు ఏ విధంగా ఉంటాయో అంతకు మించి కండ్లకుంట గ్యాంగ్ అరాచకాలు ఉన్నాయి.

### సెటిల్‌మెంట్ల కింగ్

నియోజకవర్గంలో ప్రజల ఆస్తులు, అపార్ట్‌మెంట్లను తన ఆధీనంలోకి తెచ్చుకునే పనిలో పీఆర్‌కే ఉన్నారు. ఏదైనా విలువైన భూమి కనిపించిందంటే తన అనుచరులతో కబ్జాచేయించి సెటిల్‌మెంట్ల ద్వారా తక్కువ మొత్తానికి కొట్టేస్తూ ఉంటారు. స్టాంప్ వెండర్లను కూడా తన చేతిలో పెట్టుకుని ప్రతి ఫైల్‌కీ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఆర్యవైశ్యులకు చెందిన బిల్డింగ్‌ని పడగొడతామంటూ బెదించి రూ.50 లక్షలు వసూలు చేశారు. ఓ డాక్టర్‌ను బెదిరించి రూ.50 లక్షలు వసూలుచేశారు. కొత్త వెంచర్ వేయాలన్నా, కొత్తగా అపార్ట్‌మెంట్లు కట్టాలన్నా ఎమ్మెల్యేకి 20 నుండి 30లక్షల వరకు ఇవ్వాల్సిందే. ఎరువులు, పురుగు మందుల దుకాణాలను నాలుగు నెలల పాటు మూ సేయించారు. చివరకు వాటి యజమానులు 40లక్షలు కడితే తిరిగి తెరుచుకునేందుకు అనుమతి ఇచ్చారు.



### బియ్యం మాఫియా

కృష్ణారెడ్డి అనే వైసీపీ నేతకు రేషన్ బియ్యాన్ని అమ్మే బాధ్యతను అప్పగించారు. ఇతను నెలకు రూ.10లక్షలు పీఆర్‌కేకు ముట్టచెబుతాడు. బియ్యాన్ని సేకరించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటారు.

### కోవిడ్‌లో నయా దందా

టౌన్‌లోని కొన్ని ప్రాంతాలను రెడ్ జోన్‌లుగా మార్చి సుమారు 100 రోజులపాటు ప్రభుత్వం నుంచి నిధులుతీసుకుని రూ.22 కోట్ల మేర అక్రమాలకు పాల్పడ్డారు. మొదటి వేవ్‌లో 20పడకల ఆసుపత్రి ఉండగా, రెండో వేవ్ వచ్చేసరికి దాన్ని మూయిం చేసి తనకు కమీషన్లు ఇచ్చే గజ్జల బ్రహ్మానందరెడ్డి ఆసుపత్రికి పేషెంట్లను తరలించి డబ్బులు వసూలుచేశారు. కోవిడ్ సమయంలో రూ.30కోట్ల మేర పీఆర్‌కే ట్యాక్స్ వసూలు చేశారు.

### పిన్నెల్లి పిండుడికి నిదర్శనాలు

వినాయకుడి గుట్ట వద్ద 7ఎకరాలు ఆక్రమించి ప్లాట్లుగా మార్చి రూ.20కోట్లు వెనకేసుకున్నారు. సాగర్ రోడ్డులో 150 ఎకరాల భూమి రాత్రికిరాత్రే పీఆర్‌కే పరమైంది. దాని విలువ రూ.50కోట్లు నాగార్జున సాగర్ రోడ్డులో కొత్తపల్లి అడ్డరోడ్డులో రైల్వేశాఖ భూమి 5 ఎకరాలు మింగేశారు.దాన్ని ప్లాట్లుగా మార్చి, రూ.15కోట్లు బొక్కేశారు.

వెల్దుర్తిలో 30 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాచేసి అనుచరుల పేరుతో రాయించేశారు.ఆభూమి విలువ రూ.10కోట్ల పైమాటే.

వెల్దుర్తిమండలం కండ్లకుంటలోని సర్వే నెంబర్ 323, 818లో 22ఎకరాల్ని బినామీల పేర్లతో ఆక్రమించుకున్నారు.

నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకుల ఆస్తులు, భూముల్ని కబళించారు. అడ్డొచ్చిన వారిని అంతంచేశారు. మరి కొందరిని తప్పుడుకేసులతో జైలుపాలు చేశారు. టీడీపీ ముఖ్యనేతకు చెందిన రూ.50 కోట్ల విలువైన పెట్రోల్ బంకు, పొలాలను బలవంతంగా లాక్కొని, కేవలం రూ.10 కోట్లు చేతిలో పెట్టి నియోజకవర్గం వదిలిపోవాలని భయపెట్టారు. ఈ వ్యవహారం నడిపింది ఆర్కే అనుచరులే అయినా, తెరవెనుక సూత్రధారి మాత్రం పిన్నెల్లే. ప్రజలప్రాణాలు నిలబెట్టే వైద్యవిభాగాన్ని కూడా మాచర్ల మార్జాలంవదల్లేదు. వీరమాచనేని సుబాష్ చంద్రబోస్‌కు చెందిన ఆసుపత్రిని, దాని భూమిని మింగేశారు.

యాజమాన్యం మెడపైకత్తిపెట్టి మాచర్లలోని దివ్యలాడ్జిని తన అనుచరుల పేరుతో రాయించేశారు. మాచర్ల మండలం పశువేముల పంచాయితీ పరిధిలో సుగాలీల భూమి ఎకరంఉంటే, దాన్ని పక్కనున్న 2 ఎకరాల్ని కబ్జాచేసి అమ్మేశారు. బలహీన వర్గాల నోట్లో మట్టికొట్టారు. ఈ ఆస్తుల విలువ 1200కోట్ల రూపాయలపై మాటేనని తెలుస్తోంది.

- చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి

### ప్రత్యర్థి పార్టీలు ఉండకూడదనేలా హత్యలు, దాడులు, దౌర్జన్యాలు

నియోజకవర్గంలో అసలు ప్రత్యర్థి పార్టీలనేవే ఉండకూడదన్నట్లుగా భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. ప్రత్యర్థులు నామినేషన్లు సైతం వేయలేని పరిస్థితులు కల్పించి, నియోజకవర్గంలోని ఏకైక మున్సిపాలిటీ సహా,అన్ని మండలాల జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ పదవులు అన్నీ ఏకగ్రీవం చేసుకున్నారు. రాజకీయ ప్రత్యర్థులను నడిరోడ్డుపైనే హత్యచేసే భయంకర సంస్కృతిని తీసుకొచ్చారు. 2022 జనవరిలో గుండ్ల పాడులో టీడీపీ నాయకుడు తోట చంద్రయ్యను పట్టపగలు ఊరి నడి బొడ్డున అందరూ చూస్తుండగానే గొంతు కోసిచంపేశారు. అదేఏడాది జూన్‌లో దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో టీడీపీ నాయకుడు జల్లయ్యను కూడా దారుణంగా హత్యచేశారు. తాజాగా టీడీపీ మండలాధ్య క్షుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు. విపక్ష జెండా పట్టుకుంటే ఇళ్లు, దుకాణాలు తగలబెట్టేస్తారు. కొత్తగా నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా నియమితులైన నాయకుడు పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం, ధీమా తెస్తుంటే ఆయనను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నారు. కారంపూడి మండలం మిరియాలలో టీడీపీ ఇన్‌చార్జిని ట్రాక్టర్‌లో ఊరేగిస్తే ఆ ట్రాక్టర్‌ను రాత్రికి రాత్రి దగ్ధం చేశారు. ప్రత్యర్థి పార్టీలను భయపెట్టే ఉద్దేశంతో గత ఏడాది జనవరిలో జెడ్పీటీసీ సభ్యుడు శెట్టిపల్లి యలమంద కుమారుడు కోటేశ్వరరావు దుర్గిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని అందరూ చూస్తుండగానే ధ్వంసంచేశాడు. మాచర్ల మార్కెట్ యార్డులోని ఎన్టీఆర్ విగ్రహాన్ని, పార్టీ జెండా దిమ్మెను కూడా అందరూ చూస్తుండగానే ధ్వంసం చేశారు. దుర్గి మండలం జంగమ హేశ్వరపాడు, వెల్దుర్తి మండలం కొత్తపుల్లా రెడ్డిగూడెం గ్రామాల్లో టీడీపీ వారిని ఊరు వదిలి వెళ్లేలా చేసే ఉద్దేశంతోతరచూ దాడులకు పాల్పడుతున్నారు. మాచర్లలో పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ మంఖుల వెంకటే శ్వర్లుకుచెందిన దుకాణం ధ్వంసం చేశారు. గంగూలీ అనే కార్యకర్తకు చెందిన టీ స్టాల్‌ను కూడా ధ్వంసం చేశారు. ఒక మండలంలోని ఎస్ఐ కూడా టీడీపీ వారిని బెదిరిస్తూ వైకాపాలో చేరే వరకూ వేధిస్తుంటారు. గత డిసెంబర్‌లో మాచర్లలోని టీడీపీ కార్యాలయాన్ని తగు బెట్టారు. వాహనాలు ధ్వంసం చేశారు. మహిళలపై దాడులు చేశారు. 60 లక్షల మేర ఆస్తినష్టం చేశారు.

## ప్యాలెస్‌లో పెత్తందారు జగన్‌రెడ్డి

# చెరువులు, గుంతల్లో పేదలు


చెరువును తలపిస్తున్న కంకిపాడు మండలం గొడవర్రు జగనన్న కాలనీ


నీట మునిగిన పెనమలూరు మండలం వణుకూరు జగనన్న కాలనీ

నీతి, నిజాయితీలు మచ్చుకకైనా లేకపోవటం పెత్తందార్ల ప్రధాన లక్షణాల్లో ఒకటి. తాము సిరిసంపదల్లో తులతూగుతూ ప్రజలను నిరంతరం పేదరికంలో ఉండేలా చేయటం పెత్తందార్ల ప్రధాన వ్యవహారశైలి. ఈ లక్షణాలకు ఒక రూపం ఇస్తే.. ఆయనే జగన్‌రెడ్డి. తాడేపల్లిలో విశాల రాజప్రాసాదం లో విలాసవంతంగా నివసిస్తూ తాను పేదల పక్షపాతినని నిరంతరం చెప్పుకునే ప్రయత్నం లో మునిగి తేలుతుంటాడు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. ఆయన మాటలకు, చేతలకు హస్తిమశకాంతరమంత వ్యత్యాసం ఉంటుంది. ఇటీవల కొద్దిరోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జగన్ రెడ్డి మాటలు, చేతల్లోని వ్యత్యాసం బయటపడింది.

పేదలకు పక్కా ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలను నిర్మిస్తున్నానని, ప్రతి కాలనీ ఒక కొత్త ఊరుగా రూపొందుతుందని ఆయన జపం చేయని రోజుండదు. 40 ఏళ్ల క్రితమే నందమూరి తారక రామారావు హయాంలో పేదలకు ఇళ్ల నిర్మాణం పకడ్బందీగా ప్రారంభమైనా... ఈ నవశకం తనతోనే మొదలైనట్లు బిల్డప్ ఇచ్చుకుంటాడు. ఎన్టీఆర్ హయాంలో, తరువాత చంద్రబాబు పాలనలో పేదలు నివసించేచోటే వారికి పక్కా ఇళ్లు కట్టిస్తే పెత్తందరీ జగన్‌రెడ్డి మాత్రం వారిని ఉన్నచోట్లకు దూరంగా నెట్టేస్తున్నాడు. పేదలను కూడా దోపిడీ సాధకాలుగా మార్చుకుని స్థలాల సేకరణ పేరుతో జగన్ అనుచర గణం వేలాది కోట్లు మింగేశారు. ఫలితంగా.. నివసించటానికి అనువు కాని, పల్లపు ప్రదేశాల్లో పేదలకు స్థలాలిచ్చి, వారిని దాదాపు సాంఘిక బహిష్కరణకు గురిచేశాడు. రాష్ట్రంలో కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జగనన్న కాలనీల స్థలాలన్నీ చెరువులుగా మారి అక్కడికి పేదలు చేరుకోలేని దుస్థితి ప్రజలకు సాక్షాత్కారమై జగన్ రెడ్డి పేదలకు చేస్తున్న మోసాన్ని, ఆయన పెత్తందరీ తత్వాన్ని వెల్లడిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధికి సరైన రోడ్లు, రవాణా మార్గాలు ఎంతో కీలకమైనవి. తన అవగాహనా రాహిత్యంతో నవ్యాంధ్రలోని రాష్ట్ర, జిల్లా, గ్రామీణ రహదారులపై గత నాలుగేళ్లుగా తట్టెడు మట్టి కూడా వేయకుండా జన జీవనాన్ని అధ్వాన్నం చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. దీని ఫలితంగా రోడ్లన్నీ గుంతలమయమై వర్షాలతో చెరువులు, కుంటలుగా మారాయి. ముఖ్యమంత్రి నిర్వాకంతో బయటపడ్డ జగన్ కాలనీలు, రహదారుల దుస్థితికి అద్దంపట్టే చిత్రమాలిక:


నీట మునిగిన కాకినాడ జిల్లా ఉప్పాడ కొత్తపల్లి మండలం కొమరగిరి జగనన్న కాలనీ


నీటి కుంటలా విశాఖ జిల్లా ఆనందపురం మండలం తంగుడుబిల్లి జగనన్న కాలనీ


పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం తాళ్లకోడు జగనన్న కాలనీ పరిస్థితి

## కుంటలుగా మారిన రహదారులు


గుంతల మయంగా కృష్ణాజిల్లాలో కూచిపూడి నుండి మొవ్వ వెళ్లే రోడ్డు


గుంటూరు నగరంలోని తురకపాలెం రోడ్డు దుస్థితి


అడుగుకో మడుగులా గుంటూరు నగరంలోని పెదపలకలూరు రోడ్డు


తటాకంలా మారిన విజయవాడ ఆటోనగర్ నుండి తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు వెళ్లే రోడ్డు దుస్థితి


బురద మయంగా మారిన తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని గాంధీనగర్‌లోని రోడ్డు

సంపాదకీయం

# ఊరి బడులకు ఉరితాళ్లు
# సామాజిక న్యాయానికి సంకెళ్లు!

విద్యా శాఖని ఉద్ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పడమే తప్ప పిల్లల అవసరాలను జగన్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద పిల్లలు గొప్ప చదువులకు వెళ్లేలా చేసాం, ప్రభుత్వ బడుల్లో ఆణిముత్యాలు మెండుగా వుండే విద్యా విధానాన్ని తీసుకొచ్చింది మీ మేన మామ ప్రభుత్వం అంటూ బిలిపించిన జగన్ రెడ్డి పరిపాలన ఊరి బడికి ఉరి వేస్తుంది. పేదపిల్లల చదువులను చట్టుబండలు చేస్తుంది. మార్కెట్ సరుకుగా మారిన ప్రైవేటు,కార్పొరేట్ విద్యను కొనుక్కోలేని బడుగు, బలహీన, పేద పిల్లలకు ప్రభుత్వ బడులే దిక్కు.కానీ జగన్ ప్రభుత్వం ఆ అవకాశాన్నీ దూరం చేస్తోంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని మొదలుపెట్టగానే అన్ని ఇతర రాష్ట్రాల కంటే ముందే జగన్ ప్రభుత్వం అమలు చేస్తోంది. 3-4-5 తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చెయ్యడంతో1-2..రెండు తరగతులే ఉండటంతో స్కూళ్లకు విద్యార్థులు రాక ఆ పాఠశాలలు మూతపడుతున్నాయి. విద్యార్థులు లేరని రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఈ ఏడాది 118 పాఠశాలలను ప్రభుత్వం మూసివేసినట్లు సమాచారం. మరో 50 ఎయిడెడ్ పాఠశాలలకు ఇదే పరిస్థితి. గతంలో పది మంది పిల్లలున్న స్కూళ్లల్లో ఇప్పుడు ఒక్కరూ లేరు.ప్రపంచ బ్యాంకు ఋణం కోసం మానవ వనరుల వ్యయాన్ని తగ్గించు కుంటామన్న నిబంధనతో ఈ దుస్థితి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదపిల్లల పై నిజంగా ప్రేమ ఉంటే ఇలా వ్యవహరిస్తారా? గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 1,73,416 మంది విద్యార్థులు మధ్యలో చదువు మానేశారు. పెత్తం దారీ విధానం రూపు మాపడం అంటే పేద పిల్లలు చదువుకొనే ప్రభుత్వ పాఠశాలలు మూసి వెయ్యడమా జగన్ రెడ్డి? ప్రవేటు బడులతో పోటీ పడటం అంటే ప్రాథమిక పాఠశాలలకు తాళాలు వెయ్యడమా? పేద విద్యార్థులను ప్రాథమిక విద్యను దూరం చేసేందుకు రూ 66 వేల కోట్లు ఖర్చు చేశారా? మొత్తం మీద పాఠశాల విద్యా వ్యవస్థను రివర్స్‌లో నడిపిస్తున్నారు. .విద్యా రంగం నిర్వహణ లో ప్రభుత్వ విధానం పరమ అధ్వాన్నంగా ఉంది. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యను నాశనం చెయ్యడం సమర్థనీయం కాదు.

విద్యారంగంలో నాడునేడు ప్రచారానికే పరిమితమైంది.విద్యారంగాన్ని సమూలంగా మార్పు చేసి మరింతి మెరుగుపరుస్తామని ఎన్నికలకు ముందు జగన్ హామీ ఇచ్చారు. సమూలంగా జగన్ ఎంతగా మార్చేశారు అంటే 6.41 లక్షల మంది పిల్లలు ప్రయివేటు బడులకు వెళ్లిపోయేంతగా మార్చేశారు. అసంబద్ధ విధానాలతో పిల్లలను వెళ్లగొడుతున్నారు. 2021-22 లో ప్రభుత్వ పాఠశాలల్లో 44,29,569 మంది విద్యార్థులంటే ఇప్పుడు (2023-24) 37,88 లక్షలకు పడిపోయింది విద్యార్థుల సంఖ్య.అట్లాగే 2వ తరగతి పాఠాన్ని5 వ తరగతి పాఠాన్ని 10వ తరగతి విద్యార్థులు చదవలేకపోవడం ఏమిటని హైకోర్టు ప్రశ్నిస్తూ ఇలాంటి దుస్థితికి సిగ్గుపడాలని వాతలు పెట్టేంతగా విద్యావ్యవస్థను సమూలంగా మార్చారు జగన్ రెడ్డి. భవిష్యత్ తరాలను తీర్చి దిద్దేది ఇలాగేనా అని హైకోర్టు ప్రశ్నించింది.సమాజంలో మేధావులున్నారని,వారి సలహాలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది హైకోర్టు.నాడు నేడు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య నానాటికీ 9వేల ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క టీచర్ మాత్రమే ఉన్నారు. 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్ అంటూ ప్రాథమిక పాఠశాలల ఉసురు తీశారు. మొత్తం 4234 ప్రాథమిక పాఠశాలను ఇతర పాఠశాలల్లో విలీనం చేశారు. అనేక గ్రామాల్లో ఒకటి, రెండు తరగతులు మాత్రమే కొనసాగుతున్నాయి. 98 మంది లోపు విద్యార్థులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలకు సబ్జెక్టు టీచర్లను ఇవ్వలేమని, అక్కడ చదివే విద్యార్థులను వేరే స్కూళ్లలో చేర్చుకోవాలని సాక్షాత్తు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పడం దారుణం. ఇంటర్ విద్య. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో చదువుతున్నది ఎస్టీ, ఎస్సి, బిసి, మైనార్టీ పిల్లలే. వారికి ఉచిత టెక్స్ట్ బుక్స్ ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రావట్లేదు. మార్కెట్‌లో అమ్మకాల కోసం తెలుగు అకాడమీ ముద్రించిన పుస్తకాలను ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు కొనుక్కోవాల్సిన పరిస్థితి. కెజిబివి, రెసిడెన్షియల్, వెల్ఫేర్ కళాశాలల్లో పుస్తకాలు ఉచితం అంటున్నా అన్ని పుస్తకాలూ అందుబాటులో లేవు. విదేశీ విద్యాదీవెన అందని ద్రాక్షగా మారింది. విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకొనే ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలన్నదే విదేశీ విద్యాదీవెన పథకం లక్ష్యం. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలైన ఈ పథకాన్ని వైసీపీ అధికారంలోకి రాగానే అటకెక్కించింది. క్షేత్రస్థాయిలో ఆందోళనలు జరగడంతో జగనన్న విదేశీ విద్యాదీవెన పేరుతో పునరుద్ధరించి నిబంధనలు మరింత కఠినతరం చేయడంతో చాలామంది పథకానికి దూరమయ్యారు. మొదట 200 క్యూఎస్ ర్యాంకింగ్ కలిగిన విదేశీ యూనివర్సిటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకే ప్రభుత్వం విదేశీ విద్య సాయాన్ని అందిస్తాం అన్నారు. దీంతో గత ప్రభుత్వ హయాంలో అమలైన పథకంతో పోలిస్తే లబ్ధిదారుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. గతప్రభుత్వ హయాంలో 4,923 మంది ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందగా, గతేడాది కేవలం 213 మందికి అమలుచేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు రెండేళ్లకూ కలిపి 357మందికి లబ్ధి కలిగిస్తూ సీఎం జగన్ బటన్ నొక్కారు. దీంతో గతేడాది పోను ఈ ఏడాది కొత్తగా 144 మందికే పథకం మంజూరైంది.

అమ్మఒడి అంటూ జగన్ బటన్ నొక్కి నెల రోజులు దాటినప్పటికీ చాలామంది తల్లుల ఖాతాల్లో నగదు జమ కాలేదు. అమ్మఒడి పథకం సుమారు 45 లక్షల మంది లబ్ధిదారులకు మంజూరుచేస్తూ అన్నీ సచివాలయాలకు ఇప్పటికే లబ్ధిదారుల జాబితాలను విడుదల చేశారు. గత నెల 28న సీఎం బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో రూ.13వేలు చొప్పున మొత్తం రూ.6300 కోట్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.కానీ ఆనాడు ప్రభుత్వం వద్ద కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే.వాటినే ఇప్పటిదాకా సర్దుబాటు చేశారు. మరో రూ.4000 వేల కోట్లకుపైగా అవసరం ఉంది. ప్రభుత్వం పూర్తి స్థాయిలో లబ్ధిదారులందరికీ అమ్మఒడి జమ చేయకపోవడంతో తమకు వస్తాయో రావోనన్నలబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కొలవడానికి ఇంతకంటే కొలబద్ద ఏం కావాలి? విద్యారంగంలో మార్పులపై ప్రభుత్వానిది ఏకపక్ష ధోరణి. నిపుణులతో, ఉపాధ్యాయ సంఘాలతో, అధికారులతో సంప్రదింపులు లేవు. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ సంస్థ ఇచ్చే కంటెంట్‌తో ఉచితంగా ట్యాబ్‌లిచ్చారు. బైజూస్ కంటెంట్ విద్యార్థులకు ఏ మేరకు ఉపయోగపడుతుందో కనీస మాత్రం అభిప్రాయాలు తీసుకోలేదు. వచ్చే ఏడాది బైజూస్ ఉచితంగా కంటెంట్ ఇస్తుందో లేదో ప్రభుత్వం ఎంత చెల్లించాలో తెలీదు. చివరికి విద్యాహక్కు చట్టానికి సైతం తమకనుకూలంగా సవరణలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సెకండరీ విద్యలో డ్రాపవుట్స్ రేటు 16.7 శాతంగా కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా వెల్లడైంది. నాలుగేళ్లయినా ఒక్క డిఎస్‌సి నిఎవహించలేదు.యూనివర్సిటీలకు వైస్‌చాన్సలర్లుగా తమకు అనుకూలమైన వారిని నియమించుకొన్నారు. యూనివర్సిటీల్లో రాజకీయ జోక్యం పెరిగింది. నాడు-నేడు వంటి కొన్ని మభ్యపెట్టే కార్యక్రమాలు తప్ప సర్కారీ స్కూళ్లు సాధికారత ఎక్కడా? కావునా ప్రభుత్వ ప్రవేటు బడులతో పోటీ పడటం అంటే ప్రాథమిక పాఠశాలలకు తాళాలు వెయ్యడమా ముఖ్యమంత్రి గారు?అట్లాగే 2వ తరగతి పాఠాన్ని 5వ తరగతి, అయిదవ తరగతి పాఠాన్ని10వ తరగతి విద్యార్థులు చదవలేకపోవడం ఏమిటని హైకోర్టు ప్రశ్నిస్తూ ఇలాంటి దుస్థితికి సిగ్గుపడాలని వాతలు పెట్టేంతగా విద్యావ్యవస్థను సమూలంగా మార్చారా జగన్ రెడ్డి ?ఏది ఏమైనా విద్యా వ్యవస్థను జగన్ ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోంది. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యను నాశనం చెయ్యడం సమర్థనీయం కాదు.

# సీఎం అసమర్థత వల్ల ప్రాజెక్టులన్నీ ఆగిపోయాయి: మాజీ మంత్రి కోండ్రు

- ప్రాజెక్ట్ గేట్లకు గ్రీజు కూడా రాయలేని ఈ ప్రభుత్వం కూడా ఒక ప్రభుత్వమేనా -



రాజాం (చైతన్యరథం): సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా గాలికొదిలేసిందని మాజీ మంత్రి టీడీపీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ ఒక ప్రకటన విడుదల చేస్తూ సీఎం జగన్ రెడ్డిపై మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలతో పంటలు లేక, పనులు లేక ఉత్తరాంధ్ర నుంచి లక్షలాదిమంది రైతులు పొట్టకూటి కోసం వలసలు పోతున్నారన్నారు. భూములు సారవంతంగా ఉన్నా సాగునీరు అందక పంటలు పండటం లేదన్నారు. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదులతో పాటు రాష్ట్రంలోని 69 నదులను అనుసంధానం చేస్తే దక్షిణ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలుస్తుందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రయత్నం చేస్తే నేడు ఈ నిరంకుశ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు జగన్ సర్కారు సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన నిధుల్లో 25 శాతం కూడా వెచ్చించకపోవడంతో పూర్తిగా పడకేశాయన్నారు. ఈ సీఎం అసమర్థత వల్ల రాష్ట్రంలోని అనేక సాగునీటి ప్రాజెక్టులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కాలువలను కూడా నిర్వహించలేని జగన్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎలా నిర్మిస్తారన్నారు. 2014 నుంచి 2019 వరకు తెదేపా ప్రభుత్వం కోస్తాంధ్రలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.21,442 కోట్లు ఖర్చు చేస్తే. వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2019 నుంచి 2023 వరకు కేవలం రూ.4,375 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఈ నాలుగేళ్లలో కోస్తాంధ్రలో 96, రాయలసీమలో 102 సహా 198 ప్రాజెక్టులు ముందే మూతపడ్డాయి. టీడీపీ హయాంలో 13లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాం. 120 టీఎంసీల నీరు శ్రీశైలంలో నిల్వచేసి, ఆ నీటిని రాయలసీమకు తరలించాము. పులివెందులకు కూడా నీళ్లిచ్చామన్నారు. పట్టిసీమ నీటితో సీమలో నేడు సిరులు పండుతున్నాయి. దీని నిర్మాణానికి రూ.1600 కోట్లు ఖర్చుపెట్టాం. 263 టీఎంసీల నీటిని పొలాలకు తరలించి.40వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తులు సాధించామన్నారు. తాడిపూడికి టీడీపీ రూ.96కోట్ల ఖర్చుపెడితే కేవలం వైసీపీ రూ.27 కోట్లు ఖర్చుపెట్టింది. పుష్కర - లిఫ్టుకు టీడీపీ హయాంలో రూ.140 కోట్లు ఖర్చుపెట్టాం. వైసీపీ రూ.54 కోట్లు ఖర్చుపెట్టి, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా పనులు ఆపేసిందన్నారు. చింతలపూడి లిఫ్టుకు టీడీపీ హయాంలో రూ.2,289కోట్లు ఖర్చుపెట్టాం. వైసీపీ రూ.650కోట్లు వెచ్చించి, నిధులులేవని భూసేకరణ నిలిపేసింది. కేవలం పులిచింతలకు టీడీపీ ప్రభుత్వంలో రూ.1174కోట్లు ఖర్చుపెట్టాం. కానీ వైసీపీ రూ.40కోట్లు పెట్టి గేట్లు కొట్టుకుపోయేలా చేసింది. ప్రాజెక్ట్ గేట్లకు గ్రీజు కూడా రాయలేని ఈ ప్రభుత్వం కూడా ప్రభుత్వమేనా అని కోండ్రు ఘాటుగా వ్యాఖ్యానించారు.



# మీ పోరాటానికి టీడీపీ అండగా ఉంటుంది

- ప్రైవేటు లెక్చరర్స్ ఫెడరేషన్ సభ్యులకు హామీ -

అమరావతి (చైతన్యరథం):ఏపీలో విద్యారంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలిచే విద్యను పూర్తిగా నాశనం చేసింది. విద్య కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రచారం చేస్తున్నా. అది క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడంలేదు". అని ఏపీ ప్రైవేటు లెక్చరర్స్ ఫెడరేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పక్క ప్రణాళికలో భాగంగానే విద్యా వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేస్తోందని, విద్యారంగం పతిష్టతకు తాము చేసే పోరాటానికి టీడీపీ అండగా నిలవాలని ఫెడరేషన్ సభ్యులు తెలుగుదేశం పార్టీని అభ్యర్థించారు. శనివారం వివిధ జిల్లాలకు చెందిన పలువురు లెక్చరర్లు టీడీపీ మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబును కలిసి తమ పోరాటానికి మద్దతుగా నిలవాలని కోరారు. దీనిపై స్పందించిన వారు సమస్యల పరిష్కారానికి ఒక కమిటీని నియమించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జగన్‌రెడ్డి హయాంలో ఇప్పటికే విద్యారంగం సర్వనాశమైందని, ప్రభుత్వ విధానాలతో నష్టపోతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. విద్యారంగంలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలపై నిపుణులతో చర్చించి ప్రతిపాదనలు చేయాలని లెక్చరర్స్ ఫెడరేషన్ సభ్యులకు ఎమ్మెల్సీ అశోక్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బ్రహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మైలవరంలో తీవ్ర ఉద్రిక్తత

మైలవరంలో (చైతన్యరథం): మైలవరంలో మంత్రి జోగి రమేష్ అనుచరులు హల్‌చల్ సృష్టించారు. బోసుబొమ్మ సెంటర్‌లో ప్రతిపక్ష నేత, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు దిష్టిబొమ్మను మంత్రి అనుచరులు దగ్ధం చేశారు. జి.కొండూరు జెడ్పీటీసీ మందా జక్రి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నిరసన తెలిపారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ డౌన్ డౌన్.. టీసీ మంత్రి జోగి రమేష్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న స్థానిక టీడీపీ నాయకులు మంత్రి జోగి రమేష్ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించారు. పోలీసులు వెంటనే టీడీపీ నాయకులను అడ్డుకున్నారు. దీంతో టీడీపీ శ్రేణులు-పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. మరోవైపు టీడీపీ తెలుగుయువత అధ్యక్షుడు లంకా లితీష్, పలువురు టీడీపీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసుల తీరును మైలవరం ప్రజలు, టీడీపీ శ్రేణులు తీవ్రంగా ఖండించారు.

# వచ్చింది రూ.70వేల కోట్లు...
# పేదలకు పంచింది రూ.9వేల కోట్లు

- తెచ్చిన అప్పులన్నీ ఎటు పోతున్నాయి?
- మద్యం ఆదాయంపై అప్పు తెస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- అడ్డగోలుగా అప్పులు చేసి.. అయినవారికి, కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారు
- ఆగస్ట్‌లో మద్యం బాండ్ల అమ్మకంతో మరో రూ.15వేల కోట్ల అప్పు తెచ్చే యత్నం
- రూ.65 వేల కోట్ల అప్పులతో రాష్ట్రం, దేశంలోనే అగ్రస్థానంలో నిలవనుంది
- జగన్ రెడ్డి ఇప్పటికే రూ.11.30 లక్షల కోట్లు అప్పులు చేశారు
- పరిమితికి మించిన అడ్డగోలు అప్పులపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?
- ఏపీ ప్రభుత్వంపై కేంద్రానికి, రిజర్వ్‌బ్యాంక్‌కు ఇంత ఉదారత ఎందుకు?
- నిలదీసిన టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం లెక్కా పత్రం లేకుండా తెస్తున్న అప్పులన్నీ ఎటు పోతున్నాయో అర్థం కావటం లేదని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ఆరోపించారు. 2023 ఆర్థిక సంవత్సరం మొదటి మూడునెలల్లో (ఏప్రిల్, మే, జూన్) కాగ్ వెల్లడించిన సమాచారం ప్రకారం కేంద్ర నిధులు కాకుండా జగన్ ప్రభుత్వానికి రూ.29,032 కోట్ల ఆదాయాన్ని వచ్చింది. దానితో పాటు, రూ.39,498 కోట్ల అప్పులు చేసినట్లు బయటపడిందన్నారు. ఇందులో వివిధ పథకాలు బటన్ నొక్కి పేదలకు పంచింది రూ.9,348 వేల కోట్లు మాత్రమే అన్నారు. ఆదాయానికి మించి అప్పులు చేసి మొదటి త్రైమాసికంలో జగన్ సర్కారు ఆర్థిక నిర్వహణలో ఘోరంగా విఫలమైందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం విజయకుమార్ విలేకరులతో మాట్లాడుతూ జగన్ సర్కార్ అప్పుల లెక్కల్లోని డొల్లతనాన్ని కాగ్ నివేదికలో బయటపెట్టిందన్నారు. జూన్ నాటికే రూ.39,498 కోట్ల అప్పులు చేసిన జగన్ సర్కార్ ఆదాయం పెంచుకోవటం కన్నా అప్పులకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని తేలిపోయింది. సంపాదించిన దానికంటే 36 శాతం అదనంగా అప్పులు చేయడం ఎలాంటి పాలనో జగన్మోహన్ రెడ్డే సమాధానం చెప్పాలి. రోజుకి రూ.322 కోట్ల ఆదాయం సాధిస్తున్న జగన్, ఆ సొమ్ము చాలక రోజుకి రూ.439 కోట్ల అప్పులు చేస్తున్నారు. చేసిన అప్పులకు జగన్ సర్కార్ ప్రతిరోజు రూ. 70.68 కోట్ల వడ్డీ కడుతోంది. భవిష్యత్‌లో జగన్‌రెడ్డి మరింత భారీస్థాయిలో అప్పులు తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు. రూ.15వేల కోట్లకు మద్యం బాండ్లను విడుదల చేసి భారీగా అప్పు చేయడానికి సిద్ధమైంది. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా రెండు విడతల్లో రూ.15వేల కోట్ల అప్పు తీసుకోనుంది. మొదటి విడతలో ఆగస్ట్ 10 నాటికి 9.62 శాతం వడ్డీతో రూ.10వేల కోట్ల అప్పు తీసుకోనుంది. బ్యాంకులు 6శాతం వడ్డీకి రుణాలిస్తుంటే, జగన్ సర్కార్ అడ్డగోలుగా 9.62 శాతం వడ్డీకి అప్పులు తెస్తోంది. ఏపీ ప్రభుత్వానికి మద్యం అమ్మకాల ఆదాయమే ప్రధాన ఆదాయవనరని తెలుసుకాబట్టి, మద్యం బాండ్లు కొనడానికి సిద్ధపడతారు. గత ఏడాదే ఏపీబీసీఎల్‌కు ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ కలిపి రూ.21వేల కోట్ల ఆదాయం వచ్చింది. సంవత్సరానికి రూ.25వేల కోట్లు కచ్చితంగా వస్తున్నాయని తెలిసినప్పుడు మద్యం బాండ్లు అమ్ముడు పోవడంలో ఆశ్చర్యంలేదు. మద్యం బాండ్లు తాకట్టుపెట్టి అప్పులు తీసుకొస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలో జగన్ ప్రభుత్వమే. మద్యం అమ్మకాలు లేకపోతే ఈ ప్రభుత్వం ఎప్పుడో చతికిలపడేదని విజయకుమార్ విమర్శించారు.

### మూడున్నర నెలల్లో రికార్డు స్థాయి అప్పులతో దేశంలోనే నెంబర్-1

నెలలో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పు రూ.17,487 కోట్లు, ఏప్రిల్ నుంచి జూన్ వరకు రిజర్వ్ బ్యాంక్ ద్వారా చేసిన అప్పులు రూ.25,500 కోట్లు. జూలైలో ఇప్పటి వరకు చేసిన అప్పులు రూ.4వేల కోట్లు. ఆగస్ట్ 2న రూ.3 వేల కోట్ల అప్పునకు ఇప్పటికే రిజర్వుబ్యాంకు వద్ద ప్రభుత్వం ఇండెంట్లు పెట్టింది. మద్యం బాండ్ల అమ్మకం ద్వారా ఆగస్ట్‌లో తీసుకునే అప్పు రూ.15వేల కోట్లు. మొత్తంగా ఆగస్ట్ 15 నాటికే జగన్ సర్కార్ రూ.65 వేల కోట్ల అప్పులు చేయనుంది. కేవలం మూడున్నర నెలల్లో ఈ స్థాయిలో అప్పులు చేసిన ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే. అప్పులు చేయడంలో జగన్ రెడ్డే నంబర్ 1 అని దేశమంతా తెలిసిపోయిందని విజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు.

### కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

సర్కార్ ఆగస్ట్ 15 నాటికే ఎఫ్ఆర్‌బీఎం పరిమితులు దాటేసి రూ.65 వేల కోట్లు అప్పులు చేయనుందని తెలిసీ కేంద్రం ఏం చేస్తోందని విజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితి రూ.30,275 కోట్లు అయితే, జగన్ సర్కార్ మూడున్నర నెలల్లో దానికంటే రెండున్నర రెట్ల అప్పు ఎక్కువ చేసింది. 9 నెలల్లో రూ.30వేల కోట్ల అప్పునకు అనుమతిస్తే, జగన్ సర్కార్ మూడు నెలల్లోనే ఆ పరిమితి దాటేసింది. అన్ని రాష్ట్రాలు ఎఫ్ఆర్‌బీఎంకు లోబడి వ్యవహరిస్తుంటే, ఏపీ ప్రభుత్వం మాత్రమే ఎందుకు హద్దులు మీరు తోంది? జగన్ సర్కార్ పరిమితికి మించి అడ్డగోలుగా అప్పులు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? కేంద్ర ఆర్థికశాఖకు జగన్ రెడ్డి చేస్తున్న అప్పులు కనిపించ డం లేదా? ఊరికే పైకి ఇంత అప్పు చేశారు...అంత చేశారని చెప్పడమే కానీ చర్యలు ఎందుకు తీసుకోరు? బీజేపీ రాష్ట్ర శాఖ ఇటీవల వెల్లడించిన అప్పుల వివరాల్లో కూడా ఎఫ్ఆర్‌బీఎం ప్రస్తావన లేకుండానే జగన్ ప్రభుత్వం ఇంత అప్పు చేసిందని చెప్పింది. బీజేపీ రాష్ట్ర విభాగం జగన్ చేసిన అప్పులపై మాట్లాడిన కొన్ని గంటలకే రిజర్వ్ బ్యాంక్ ఏపీ ప్రభుత్వానికి రూ.3వేల కోట్ల అప్పులు ఇస్తున్న ట్లు వెబ్‌సైట్లో పెట్టింది. ఈ మతలబులోని ఆంతర్యం ఏమిటో, ఏపీ ప్రభుత్వంపై రిజర్వ్‌బ్యాంక్‌కు, కేంద్ర ప్రభుత్వానికి ఇంత ఉదారత ఎందుకో ఢిల్లీ పెద్దలే చెప్పాలి. అన్ని రాష్ట్రాలకు ఒకేన్యాయం, ఒకే చట్టమని చెప్పే కేంద్రం దాన్ని ఆచరణలో ఎందుకు పాటించడం లేదు. జగన్ రెడ్డికి అప్పులిస్తే ఏపీ ప్రజలే నష్టపోతారని తెలిసీ పరిమితికి మించి అప్పులివ్వడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం కాదా అని విజయ్‌కుమార్ ప్రశ్నించారు.

### రూ.70 వేల కోట్ల అప్పుల్లో జగన్ పంచింది కేవలం రూ. 9వేల కోట్లే

ప్రజల కోసమే తాము అప్పులు చేస్తున్నామని జగన్ సర్కార్ చెప్పడం కూడా పచ్చి అబద్ధమని విజయ్‌కుమార్ ఆరోపించారు. బటన్ నొక్కుడుకు గోరంత వెచ్చిస్తున్న జగన్ సర్కార్.. కొండంత సొమ్ముని అప్పనంగా కాజేస్తోంది. జూన్ నెలాఖరు వరకు చేసిన రూ.39 వేల కోట్ల అప్పులు, రూ.29 వేల కోట్ల సొంత ఆదాయం మొత్తం కలిపి రూ.70వేల కోట్ల సొమ్ములో ఏపీ ప్రభుత్వం రూ.9,348 కోట్లు మాత్రమే సంక్షేమ పథకాలకు వెచ్చించినట్లు కాగ్ నివేదికే చెప్పింది. ఆదాయంలో నుంచి ఖర్చు చేయకుండా కేవలం అప్పుల్లో రూ.9,348 వేల కోట్లు బటన్ నొక్కుడుకు వెచ్చిస్తే, రూ.12,500 కోట్లు కాంట్రాక్టర్లకు ధారాదత్తం చేశారు. మిగిలిన సొమ్ముకి లెక్కా పత్రం లేవు. నచ్చిన కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికి జగన్ వెనకా ముందు ఆలోచించడం లేదు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల ముసుగులో పనులు చేయని కాంట్రాక్ట్ సంస్థలకు రూ.950 కోట్లు కట్టబెట్టారని పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ చెప్పారు. ఆయన వ్యాఖ్యలపై ప్రభుత్వం ఎదురుదాడి చేసింది తప్ప వాస్తవాలు వెల్లడించ లేదు. కాంట్రాక్టర్లకు ఇతర చెల్లింపులకు టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సీఎఫ్ఎంఎస్ విధానాన్ని జగన్ పక్కన పెట్టారు. అడ్డగోలు చెల్లింపుల కోసమే ఇలా చేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మరలా సీఎఫ్ఎంఎస్ విధానాన్ని పునరుద్ధరించి, మొదట వచ్చిన వారికి మొదట అనే విధానంలోనే చెల్లింపులు చేస్తాం. జగన్ రెడ్డి అడ్డగోలుగా చేసే అప్పులన్నీ ఎప్పటికైనా చెల్లించాల్సింది ప్రజలే. నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి ఇప్పటికే రూ.11.30 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆదాయం లేకుండా అప్పులు చేస్తూ, రోడ్లు, ప్రాజెక్టులు, ఇళ్లు ఏవీ నిర్మించకుండా ఆ సొమ్మంతా జగన్ రెడ్డే బొక్కేస్తున్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకొని జగన్ రెడ్డిని నిలదీయాల్సిన సమయం వచ్చింది. జగన్ రెడ్డి చేస్తున్న అడ్డగోలు అప్పులపై, ఆయనకు సహకరిస్తున్న వ్యవస్థలు, అధికారులపై టీడీపీ ప్రభుత్వం కచ్చితంగా చర్యలు తీసుకుంటుందని విజయ్ కుమార్ హెచ్చరించారు.

## విజయనగరంలో విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ ఆత్మీయ సమావేశం

**- పాల్గొన్న సింహాద్రి కనకాచారి -**



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్రంలో 56 బీసీ కార్పొరేషన్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసి కనీసం ఒక్క రూపాయి కూడా వెచ్చించలేకపోవడం దుర్మార్గమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మరియు మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సింహాద్రి కనకాచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం విజయనగరం ఆనంద్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ ఆత్మీయ సమావేశం విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ముగడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు 28 లక్షలు మందికి పైగా ఉన్నా కనీసం రాష్ట్రంలో ఎలాంటి లబ్ధి పొందలేదన్నారు. కేవలం బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న జగన్ కు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. విశ్వబ్రాహ్మణ చేతివృత్తుల వారికి 100 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆదరణ పథకం క్రింద పనిముట్లు, సబ్సిడీ బ్యాంకు రుణాలు అందించడమే కాకుండా విశ్వబ్రాహ్మణులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. టీడీపీ హయాంలో 65 లక్షల మందికి పసుపు కుంకుమ కింద అందించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మహిళలకు వరం మహాశక్తి : పాశిం సంధ్య

గూడూరు (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం రూపొందించిన పథకం మహాశక్తి వరం లాంటిదని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పాశిం సంధ్య పేర్కొన్నారు. గూడూరు పట్టణం చెన్నూరు గ్రామంలో మహిళా శక్తి కార్యక్రమం తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మొత్తం శ్రావణిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహాశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు తెలుగుదేశం పార్టీ ఇస్తున్న ప్రాధాన్యతను తెలిపే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇచ్చి ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, గూడూరు పట్టణ అధ్యక్షులు శ్రీదేవి, నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల, సుబ్బమ్మ, వాకాడు మాజీ జెడ్పీటీసీ బత్తిన ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అజేయ కల్లం అసలు చదివే ఐఏఎస్ అయ్యారా?

- స్టేట్మెంట్ చదవకుండానే సంతకం చేశారా..
- జగన్ బెదిరింపులకు భయపడి మాట మార్చడం సిగ్గుచేటు
- టీడీపీ నేత బీటెక్ రవి విమర్శ



అమరావతి (చైతన్యరథం): దశాబ్దాలపాటు అత్యున్నతమైన స్థాయి పదవుల్లో ఉండి ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన అజేయ కల్లంరెడ్డి తాడేపల్లి ప్యాలెస్ బెదిరింపులకు భయపడి వివేకా హత్య కేసులో రోజుకోమాట మాట్లాడుతున్నారని టీడీపీ నేత బీటెక్ రవి విమర్శించారు. సీబీఐ అధికారులు తనతో చిట్‌చాట్ చేశారని ఒకసారి, స్టేట్‌మెంట్ ఇచ్చానని మరోసారి, ఇప్పుడు తన స్టేట్‌మెంట్‌ను వక్రీకరించారంటూ చెప్పడం వెనుక అంతర్యం ఏమిటని శనివారం ఒక ప్రకటనలో రవి ప్రశ్నించారు. వాస్తవాలు చెప్పినందుకు తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన బెదిరింపులకు తలొగ్గి అజేయ కల్లం మాట మారుస్తున్నారు. 161 సీఆర్‌పీసీ కింద వాంగ్మూలం ఇచ్చానన్న విషయం కూడా అజేయ కల్లం మరిచిపోయారా? భారతీరెడ్డి పిలుపుతో పైకివెళ్లి వచ్చిన తర్వాత వివేకా గుండెపోటుతో చనిపోయారన్న విషయం జగన్‌రెడ్డే స్వయంగా చెప్పారని అజేయ కల్లం బట్టబయలు చేసిన తర్వాత రాష్ట్రంలో మరోసారి బాత్‌రూమ్ సీన్ రిపీట్ అవుతుందనే భయంతో తాడేపల్లి ప్యాలెస్ పెద్దలు చెప్పిన విధంగా నటిస్తున్నారు. తెల్లవారుజామున లోటస్‌పాండ్‌లో జరిగిన అంతరంగిక సమావేశంలో పాల్గొన్న అజేయ కల్లం ... వివేకా చనిపోయారని జగన్ చెప్పిన వెంటనే ఎలా చనిపోయారని అడగలేదా? ఎన్ని గంటలకో మీటింగ్ తెలియకుండానే లోటస్‌పాండ్‌కు వెళ్లి కూర్చున్నారా? చెప్పని మాటలు చెప్పినట్లు సీబీఐ ప్రచారం చేస్తోందన్న దానిపై ఇప్పటివరకు ఎందుకు మౌనంగా ఉన్నారని రవి ప్రశ్నించారు.

## టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో వైసీపీలో గుబులు మొదలైంది

తెలుగు మహిళల ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



హిందూపురం (చైతన్యరథం): భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి 1.20 లక్షల లబ్ధి చేకూరుతుందని నియోజకవర్గ టీడీపీ మహిళ నేతలు ప్రజలకు తెలియజేశారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శనివారం భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్సర్ మినీ మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా చిలమత్తూరు మండలం వీరపురం పంచాయితీలోని హుసేన్‌పురం, వెంకటపురం, లక్ష్మీపురం, ధుపసముద్రం, గ్రామాలలో టీడీపీ మహిళలు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతోపాటు,గ్యాస్ సిలిండర్ ధర పెంపు, విద్యుత్ చార్జీలు పెంపు, ఇంటి పన్నులు పెంపు, ఆర్టీసీ చార్జీల పెంపు,చెత్త పన్ను విధించి ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

# డబ్బులకు సీట్లమ్మి పేద విద్యార్థుల ఆశలు చిదిమేస్తున్న జగన్

### దళిత, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి

- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా, ఎన్ఆర్ఐ సీట్లకు రూ.12, రూ.20 లక్షలకు వేలం పెట్టారు
- ప్రజలపై వేల కోట్ల భారంవేస్తూ, లక్షల కోట్ల అప్పులు తెస్తారు
- పేద, మధ్య తరగతి వర్గాల కోసం రూ.7వేల కోట్లు పెట్టలేరా?
- వైద్య విద్య సీట్లను అంగడిసరుకుగా మార్చిన జగన్‌రెడ్డిని మించిన పెత్తందారు ఎవరూ ఉండరు
- ఈ నయా దోపిడీ కుహనా మేధావులు, జాతి రక్షకులు, ప్రజాసంఘాలకు కనిపించడంలేదా?
- మండిపడ్డ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్ల అమ్మకానికి తెరలేపిన జగన్‌రెడ్డి, నయా దోపిడీకి శ్రీకారం చుట్టారని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. వైద్య విద్యలో ప్రవేశాలపై పేద విద్యార్థులు పెట్టుకున్న ఆశలను జగన్ చిదిమేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కొత్త మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పడం వెనకున్న దాగిన అసలు వ్యవహారం చూస్తే ఎవరైనా నోళ్లు వెళ్లబెట్టాల్సిందేనన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం నరేంద్ర విలేకరులతో మాట్లాడుతూ .. దేశంలో వెలుగుచూసిన 2 జీ స్కామ్, గడ్డి కుంభకోణాలను మించి జగన్ కుంభకోణాలు ఒక్కొక్కటీ బయటకు వస్తున్నాయన్నారు. తన లాభం, అవినీతి కోసం పేద, మధ్యతరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆశల్ని జగన్ శాశ్వతంగా నీరు గార్చేందుకు సిద్ధమయ్యారు. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన బడుగు, బలహీన విద్యార్థులకు దక్కాల్సిన మెడికల్ సీట్లను అంగడి సరుకుగా మార్చిన జగన్ రెడ్డిని ఏమనాలో, ఏం చేయాలో ప్రజలే నిర్ణయించుకోవాలని నరేంద్ర అన్నారు.

### నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలనే జగన్ నిస్సిగ్గుగా వారినే ముంచేస్తున్నారు

కష్టపడి, అప్పులు చేసి తమ పిల్లల్ని డాక్టర్లను, ఇంజనీర్లను చేయాలని కలలుగనే తల్లి దండ్రుల ఆశల్ని జగన్ సజీవంగా పాతిపెడుతున్నారని నరేంద్ర ఆరోపించారు. పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని వైద్యవిద్య సీట్లను జగన్ అమ్మకానికి పెట్టారు. ప్రైవేట్ కాలేజీల తరహాలోనే ప్రభుత్వ కాలేజీల్లో కూడా బీ కేటగిరీ, ఎన్ఆర్ఐ కోటా పేరుతో 50శాతం సీట్లను జగన్ రెడ్డి అమ్మకానికి పెట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో మేనేజ్ మెంట్ కోటా కింద ఉండే బీ కేటగిరీ వైద్య విద్య సీట్ల ధరను ఈ ప్రభుత్వం రూ.12 లక్షలుగా, ఎన్.ఆర్.ఐ కోటా కింద సీట్లను రూ.20లక్షలు గా నిర్ణయించింది. 12, 20 లక్షలు కట్టి సీట్లు కొని, నాలుగేళ్లపాటు ఇతర ఖర్చులన్నీ భరించి వైద్యవిద్య పూర్తి చేసే స్తోమత పేద, మధ్యతరగతి వర్గాలకు ఉంటుందా అని జగన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం. ఈ నిర్ణయం ముమ్మాటికీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలతోపాటు అగ్రవర్ణాల్లోని పేదవిద్యార్థుల పాలిట గొడ్డలిపెట్టు అనే చెప్పాలి. ప్రతి సభలో తాను పేదవాడినని, పేదల పక్షమని, నా ఎస్సీలు, నాఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి నిస్సిగ్గుగా ఆయా వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. జగన్ రెడ్డి నిర్ణయంతో ప్రతిభ, రిజర్వేషన్ల ఆధారంగా గతంలో లభించే వైద్యవిద్య సీట్లు ఇకపై లభించవు. జగన్మోహన్ రెడ్డి అత్యాశ, దోపిడీ ఆలోచనతో తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాదిమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు 50 శాతం సీట్లు కోల్పోయి, తీవ్రంగా నష్టపోనున్నారని నరేంద్ర అన్నారు.

### మెడికల్ సీట్ల అమ్మకం కోసమే జగన్ ప్రత్యేకంగా ఏపీ మెర్క్ కార్పొరేషన్ పెట్టారు

మెడికల్ సీట్ల అమ్మకానికే వైసీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏపీ మెర్క్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేశారని నరేంద్ర అన్నారు. మెడికల్ సీట్ల ఫీజులు, ఇతర సొమ్ము దానికి వచ్చేలా ఏర్పాటు చేశారు. విద్య, వైద్యం ప్రజలకు అందించే తాహతు ప్రభుత్వానికి లేదా? వేలకోట్ల ఆదాయం వస్తోంది...లక్షలకోట్ల అప్పులు తెస్తున్నారు. మెడికల్ కళాశాలల నిర్మాణానికి రూ.7వేల కోట్లు ఖర్చయితే, ఆ సొమ్ముని ఇలా రాబట్టుకోవాలని చూస్తారా? బీసీ, దళిత, మైనారిటీ వర్గాలకోసం జగన్ రెడ్డి రూ.7వేలకోట్లు ఖర్చుపెట్టలేరా? 17 వైద్య కళాశాలలు ఏర్పాటుచేస్తే, వాటిలో 5 కళాశాలలకే 750 సీట్లు వస్తే, భవిష్యత్‌లో వచ్చే సీట్లు ఎన్ని? అన్నీ అమ్మేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారా? పేదలకు, పెత్తందారులకు యుద్ధం జరుగుతోందని చెబుతున్న జగన్ రెడ్డి బీసీలు, మైనారిటీలు, దళిత విద్యార్థులకు దక్కాల్సిన వైద్యవిద్య సీట్లు అమ్ముకోవడం ఏ కోవకు వస్తుందో సమాధానం చెప్పాలి. జగన్ నిర్ణయం పూర్తి పెత్తందారీ పోకడలకు నిలువెత్తు నిదర్శనం కాదా? పేదలపక్షపాతి అనే వాడు ఎవడైనా పేదలకు అన్యాయం చేసేలా ఇలాంటి నిర్ణయం తీసుకుంటాడా? దేశంలో ఎక్కడాలేని విధంగా జగన్ ఒక్కడే ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని వైద్యవిద్య సీట్లను అమ్మకానికి పెట్టాడు. గతంలో 100 శాతం సీట్లను నామమాత్రపు ధరలతో భర్తీచేసేవారు. కానీ ఇప్పుడు జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో అధికారికంగానే ప్రభుత్వ కళాశాలల్లోని మెడికల్ సీట్లను గంపగుత్తగా అమ్మేస్తారన్నారు. లక్షలకు లక్షలు పోసి వైద్య విద్య సీట్లు కొని, చదువు పూర్తిచేసేవారు, భవిష్యత్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలు అందిస్తారా? అని నరేంద్ర ప్రశ్నించారు.

### 750 సీట్లలో దళిత, బీసీ, మైనారిటీలకు అంతిమంగా దక్కేది 125 మాత్రమే..

ప్రభుత్వ నివేదికల ప్రకారం, నేషనల్ మెడికల్ కమిషన్ రాష్ట్రంలో ప్రారంభమైన 5 మెడికల్ కళాశాలలకు కలిపి 750 సీట్లు కేటాయించింది. ఈ మొత్తం సీట్లలో 375 సీట్లు బీ కేటగిరీ, ఎన్.ఆర్.ఐ కోటా కిందకు వెళ్తే, ఆలిండియా కోటా కిందకొన్ని సీట్లు పోతే, అంతిమంగా దళిత, బీసీ, మైనారిటీ వర్గాలకు దక్కే సీట్లు అరకొరే. 325 సీట్లు దక్కాల్సిన చోట, కేవలం 125 మాత్రమే దక్కే పరిస్థితి. ఆ 125 సీట్లను దక్కించుకోవడానికే ఆయా వర్గాల్లోని విద్యార్థినీ విద్యార్థులందరూ పోటీపడాలి. వారిమధ్య ఏర్పడే పోటీని మరింత పెంచి, సొమ్ము చేసుకోవాలనే ఎత్తుగడ కూడా ఈ ప్రభుత్వం చేస్తోంది. వారితో పాటు మెరిట్ విద్యార్థులు కూడా సీట్లు నష్టపోనున్నారని నరేంద్ర అన్నారు.

### కుహనా మేధావులు, జాతి రక్షకులమని చెప్పుకున్న వాళ్లకు కనిపించడంలేదా?

గతంలో చంద్రబాబు నిర్ణయాలను విమర్శించిన కొందరు కుహనా మేధావులకు, జాతి రక్షకులమని చెప్పుకున్న వాళ్లకు ఇప్పుడు జగన్ తీసుకున్న ఈ నిర్ణయం కనిపించడంలేదా అని నరేంద్ర ప్రశ్నించారు. వారంతా కళ్లకు గంతలు కట్టుకొని జగన్ విసిరిన పదవుల్ని అనుభవిస్తున్నారు. మేధావి వర్గం ముసుగులో టీడీపీ ప్రభుత్వం తీసుకున్న ప్రజాహిత నిర్ణయాలను సైతం తప్పుపట్టిన జస్టిస్ ఈశ్వరయ్య, అజయ్ కల్లం, జస్టిస్ లక్ష్మణ్ రెడ్డి, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ శామ్యూల్, విజయ్‌బాబులాంటి వాళ్లు ఎక్కడున్నారు? కావాలనే ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శలుచేసి, జాతి కోసం పనిచేస్తున్నామని చెప్పుకున్నవారికి, నేడు జగన్ తమ జాతులకు చేస్తున్న ద్రోహం కనిపించడంలేదా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇంత అన్యాయం జరుగుతుంటే, ఈ మేధావులు ఇప్పుడెందుకు నోరెత్తడంలేదు? ఎక్కడో తెలంగాణలో ఉండే ఆర్ కృష్ణయ్య జగన్ పంచనచేరి, ఆయనకు వత్తాసు పలికి, తాను బీసీల నాయకుడినని తన జాతిని నమ్మించి, రాజ్యసభ పదవి పొంది కనిపించకుండా పోయారు. అదే వ్యక్తికి ఇప్పుడు జగన్‌రెడ్డి బీసీ విద్యార్థులకు చేస్తున్న తీరని ద్రోహం కనిపించడం లేదా? బలహీనవర్గాల ప్రతినిధులమని, వారిని ఉద్ధరిస్తున్నామని చెప్పుకునేవాళ్ల నోళ్లు ఇప్పుడెందుకు మూతపడ్డాయి? ఐ.ఏ.ఎస్ అధికారులుగా ఉన్నవారు తమవర్గాలకు జరిగే అన్యాయంపై ఎందుకు పెదవి విప్పడంలేదు? అలానే మంత్రులు, ఉపముఖ్యమంత్రులుగా ఉన్న దళిత నేతలు తమజాతికి జరిగే అన్యాయంపై జగన్‌ను ఎందుకు నిలదీయలేకపోతున్నారు. దళిత, బీసీ, మైనారిటీ ప్రజాసంఘాలు తమ వర్గాల విద్యార్థులకు జరిగే అన్యాయంపై ఎందుకు స్పందించడం లేదు? ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ సృష్టించి మరీ జగన్ రెడ్డి, మెడికల్ సీట్లు అమ్ముకుంటుంటే జాతిరక్షకులు, కుహనా మేధావులు, ప్రజాసంఘనేతలు నిద్రపోతున్నారా అని నరేంద్ర ప్రశ్నించారు?

### వైద్య, విద్య సీట్ల అమ్మకానికి సంబంధించిన జీవోలను తక్షణమే రద్దుచేయాలి

750 మెడికల్ సీట్లలో అన్ని కోటాలు పోగా, ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో మిగిలే అరకొర సీట్లను తన ప్రభుత్వంలోని వారు, తాము నియమించిన వారే బహిరంగంగా వాటిని అమ్మకానికి పెడతారు. అందుకోసమే ప్రభుత్వం వైద్యవిద్య సీట్ల అమ్మకానికి జీవో తీసుకొచ్చినట్టు అర్థమవుతోంది. గతంలో 1983లో ఎన్టీఆర్ పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా నిలవడంకోసం క్యాపిటేషన్ ఫీజును రద్దుచేశారు. ఇప్పుడు జగన్ రెడ్డి ఏకంగా ఫీజులతో పనిలేకుండా మెడికల్ సీట్లనే అమ్మకానికి పెట్టాడు. దళిత, బీసీ, మైనారిటీ వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థుల జీవితాల్ని నిప్పుల్లోకి నెట్టేస్తున్నా డు. వైద్యవిద్య సీట్ల అమ్మకానికి సంబంధించి ఇచ్చిన జీవోలను తక్షణమే ఉపసంహ రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రతిభ, రిజర్వేషన్ ప్రాతిపదికన అర్హులై న వారికి మెడికల్ సీట్లు లభించేలా, ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జగన్ రెడ్డిపైనే ఉంది.

## ఓటర్ల జాబితా సవరణపై టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

**- టీడీపీ సానుభూతి పరుల ఓట్ల తొలగింపుకు కుట్ర జరుగుతుంది : చదలవాడ అరవిందబాబు**



నరసరావుపేట (చైతన్యరథం): ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో వాలంటీర్ల పాత్ర ఉండకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా జాబితా సవరణలో అక్రమాలకు పాల్పడితే జిల్లా కలెక్టర్, పార్టీ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని నియోజకవర్గ టీడీపీ నేత చదలవాడ అరవిందబాబు సూచించారు. గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు కింది స్థాయి అధికారులపై ఒత్తిడితెచ్చి ఓటరు జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్నారని, బీఎల్ఎలు, పార్టీ నాయకులు ఇలాంటివి గుర్తించి వెంటనే 9182981134 నంబర్‌కి వాట్సాప్ ద్వారా సమాచారాన్ని పంపించాలన్నారు. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌ఛార్జ్ లు పాల్గొన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బీఎల్ఎల పాత్ర కీలకమన్నారు. ప్రతి బిఎల్ఓ ఇందులో పాల్గొని జాబితా సవరణల పై వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. కష్టకాలంలో పార్టీకి సేవలు అందించే ప్రతి ఒక్కరి సేవలు పార్టీ గుర్తించుకుంటుందని, భవిష్యత్తులో వారికి సుముచిత స్థానం కల్పిస్తామన్నారు.

## నదుల అనుసంధానంతోనే రాష్ట్రం సస్యశ్యామలం

**- నెట్టెం రఘురాం, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



జగ్గయ్యపేట (చైతన్యరథం): నదుల అనుసంధానంతో రాష్ట్ర మొత్తం సస్య శ్యామలమవుతుందని నెట్టెం రఘురాం, శ్రీరాం రాజ గోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రఘురాం,తాతయ్య మాట్లాడుతూ..ఈ సంధర్భంగా రఘురాం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతున్న ట్లుగా పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రహదారుల అభివృద్ధి పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేసిన తెలిపారు. వ్యవసాయ రంగానికి ముఖ్యంగా అనేక ప్రాజెక్టులు ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి అనాడు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాం లోనే అన్నదాతలకు మేలు జరిగిందన్నారు. వేదాద్రి ఎత్తుపొద్దుల పథకం పోలంపల్లి మున్నేరు డాం ఎత్తిపోతల పథకాలు పర్యవేక్షణ కొరవడి పూర్తి స్థాయిలో సాగునీరు అందించడం లేదని ఆరోపించారు. అనాడు చంద్ర బాబు నాయుడు నదుల అనుసంధానంతో రాష్ట్ర మొత్తం సస్య శ్యామలమవుతుందని భావించి ఆ దిశగా నదుల అనుసంధానానికి శ్రీకారం చుడితే నేడు ప్రస్తుత ప్రభుత్వం గతంలో ప్రారంభించిన పోలవరం ద్యామ్ ను ఈనాటికీ పూర్తి చేయలేక పోయిందన్నారు. అన్నదాతలు సాగు మొదలు పెట్టినట్టునుండి పంట చేతికి వచ్చేవరకు శ్రమించి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, గద్దం హుస్సేన్ (ఏసుబాబు), కానూరి కిషోర్, తూమాటి వెంకన్న, కొండా కోటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ద్రోహి జగన్



అమలాపురం (చైతన్యరథం): దోచుకోవడం, దాచుకోవడానికి అలవాటు పడ్డ ముఖ్యమంత్రి జగన్ రైతుల పట్ల, సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అమలాపురం మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విమర్శించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహం వద్ద శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆనందరావు మాట్లాడారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశ పెట్టి నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టి పనులు ప్రారంభిస్తే జగన్ ప్రభుత్వం రివర్స్ అనుసంధానంలో కూడా రివర్స్ లో వెళుతున్నారని దుయ్యబట్టారు. సమావేశంలో నాయకులు అల్లాడ స్వామి నాయుడు, తిక్కిరెడ్డి నేతాజీ, కర్రి రామస్వామి, పెచ్చేట్టిబాబు, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం జగన్‌లా జేబులు నింపుకోవడంపైనే..

# మంత్రి రజిని శ్రద్ధ

**- చందాలతో ప్రజలే రోడ్లు నిర్మించుకునే పరిస్థితి తెచ్చారు**
**- అధ్వానంగా తయారైన బోయపాలెం - కొండవీడు కోట రోడ్డు పరిశీలించిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం) : సీఎం జగన్ ఏవిధంగా జేబులు నింపుకునే వాటికి ప్రాధాన్యం ఇస్తున్నారో... అదేవిధంగా మంత్రి రజిని కూడా ఏ పనులు చేస్తే డబ్బులు వస్తాయో వాటిపైనే శ్రద్ధ పెడుతున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. శనివారం యడ్లపాడు మండలం, బోయపాలెంలో ముస్లిం సోదరులందరూ మసీదు వద్దకు విచ్చేసి ప్రత్తిపాటి వచ్చిన సందర్భంగా ప్రార్థనలు నిర్వహించి తదుపరి బోయపాలెం గ్రామంలోని చెరువులను తలపిస్తున్న రహదారులను పరిశీలించి మంత్రి రజినికి ప్రత్తిపాటి ఛాలెంజ్ విసిరారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో రహదారులు ఎంత అధ్వానంగా ఉన్నాయో తెలపడానికి బోయపాలెం-కొండవీడు రహదారి మచ్చుతునక మాత్రమేనని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్ని రహదారులు ఉన్నాయో.. వాటిలో ఎన్ని అధ్వానంగా ఉన్నాయో రజినికి తెలుసా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. గడప గడపకు వెళ్తున్నప్పుడు ఈ రహదారులు కనిపించట్లేదా అన్నారు. వైకాపా నాలుగున్నరేళ్ల పాలనలో ఎక్కడైనా ఒక్క రహదారినైనా వేశారేమో రజిని చెప్పాలన్నారు. చంద్రబాబు హయాంలో నాణ్యమైన రహదారులు నిర్మించబట్టే నాలుగేళ్లుగా వైకాపా నేతలు వాటిపై తిరగగలిగారని ప్రత్తిపాటి అన్నారు. ప్రస్తుతం రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నా.. మంత్రి రజినికి కనిపించడం లేదన్నారు. యడ్లపాడు మండలంలో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయిని అన్నారు. రహదారుల దుస్థితిపై ప్రజలంతా తిట్టుకుంటున్నారని... గర్భిణీలు అయితే రహదారులపైనే ప్రసవించే పరిస్థితి వచ్చిందన్నారు. ఆటోలు, పొలాలకు వెళ్లే ట్రాక్టర్లు, ద్విచక్రవాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటున్నాయని తెలిపారు. రహదారులు మంజూరు చేయించి ప్రజలకు సౌకర్య వంతంగా నిర్మించాలనే ఆలోచన చేయక పోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. చందాలు వేసుకుని ప్రజలే రహదారులకు మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి తెచ్చారన్నారని మండి పడ్డారు.

కొండవీడు కోటకు వెళ్లే రహ దారికే మరమ్మతులు చేయలేకపోతే... ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఎలా తీర్చిదిద్దుతారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలోనే కొండవీడు కోటకు వెళ్లే అప్రోచ్ రోడ్లను రెండు లైన్లుగా మంజూరు చేశామని.. వాటిని ఎందుకు రద్దు చేశారో మంత్రి రజిని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్య నిర్వహకార్యదర్శి షేక్ కరిము ల్లా, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబ, కందిమల్ల రఘు రామారావు, మద్ది నేటి సుబ్బారావు, బోయపాలెం గ్రామ అధ్యక్షులు రాజు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో నీటి ప్రాజెక్టులకు దిక్కులేదు

**- ఏ ప్రాజెక్టు అయినా చంద్రబాబునాయుడుతోనే సాధ్యం : బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులకు దిక్కులేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం అవిడి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో సత్యానంద రావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కోస్తాంధ్ర,ఉత్తరాంధ్ర ప్రాంతాలలో నీటి ప్రాజెక్టుల కోసం కోసం 21 వేల 442 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాకా కేవలం 4 వేల 345 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు.వైసీపీ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై వున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.రాష్ట్రంలో గోదావరి,కృష్ణ,పెన్నా వంటి గొప్ప నదులు వున్నాయని తెలిపారు.ఉత్తరాంధ్రలో వంశావళి నదిని,నాగావళి నదులను కలుపుకుని కృష్ణా, గోదావరి,పెన్నా నదులను అనుసంధానం చేస్తే దక్షిణ భారతదేశంలో అంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో వుండేదని అన్నారు.ఈ ప్రాజెక్టుల అనుసంధానానికి వైసీపీ ప్రభుత్వం గండి కొట్టిందని ఆరోపించారు.ఉత్తరాంధ్ర జల స్రవంతి అని ఉత్తరాంధ్రలో వున్న అనేక నదులను కలుపుతూ వంశధార,నాగావళితో పాటు అనేక చిన్న చిన్న నదులను అన్నీ తాండవ,ఏలేరు వంటి మొదలగు నదులన్నీ కలిపే ఉత్తరాంధ్ర జల స్రవంతి ప్రాజెక్టు కూడా ఎక్కడిదక్కడే నిలిచిపోయిందని గుర్తు చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పట్టిసీమ ఎత్తుపోతల పథకం ద్వారా 13 లక్షల ఆయకట్టుకు నీరందించిన విషయాన్ని గుర్తు చేశారు.సీలేరు రిజర్వాయర్ నీటి నిల్వల ద్వారా రాయలసీమకు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 23 ప్రాజెక్టులు పూర్తి చేసి గుర్తు చేశారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వ రౌడీయిజం చేస్తుందని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గోదావరి డెల్టా ఆధునీకరణకు 813 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు.నదుల అనుసంధానంతో రాష్ట్రం సుభిక్షంగా వుంటుందని అన్నారు.

జగన్ ప్రభుత్వంలో కనీసం డ్రైయిన్ లలో పూడిక కూడా తీసే పరిస్థితి లేదని ఆరోపించారు.మరలా తెలుగుదేశం అధికారం లోకి వచ్చి రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రాష్ట్రాన్ని సుభిక్షంగా తీర్చి దిద్దుతామని సత్యానందరావు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబిత సవరణను పరిశీలించిన టీడీపీ నేత ఎం. ఎస్ భేగ్



విజయవాడ(చైతన్యరథం): 42వ డివిజన్ లోని నారా చంద్రబాబునాయుడు కాలనీ, రైతు బజార్ రోడ్డులోని 46వ పోలింగ్ బూత్ లలో నిర్వహించిన ఓటర్ జాబిత సవరణను టీడీపీ నేత ఎం.ఎస్ బేగ్ పరిశీలించారు. డివిజన్ ఇన్‌ఛార్జ్ బోయ పాటి శ్రీనివాస్ అధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ విధానాన్ని పరిశీలించి బిఎల్ఓలకు సూచనలు చేశారు. దొంగ ఓట్లు గుర్తించిన వెంటనే బూత్ లెవల్ ఏజెంట్ల ద్వారా ఫాం 7 అప్లై చేయమని బిఎల్ఓని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాక్రిష్ణ, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, 40వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు చిన్న సుబ్బయ్య, బెవర సాయి సుధాకర్, తక్కెళ్ళ కేశవ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడాలన్నదే మొహరం అందించే గొప్ప సందేశం

**- గుంటూరులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): ధర్మంకోసం, ప్రజల కోసం పోరాడే సమయంలో ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడాలన్నది మొహరం అందించే గొప్ప సందేశం అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. మొహరం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా ఈ పండుగను నిర్వహిస్తారని, 14వ శతాబ్దంలో జరిగిన ముస్లింవీరుల ప్రాణత్యాగానికి సంబంధించిన పండుగ ఇది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 22 డివిజన్ మైనారిటీ నాయకులు షేక్ నైజం బాబు, మస్తాన్‌వలి, జీలానీ, రఫీద్, మాబు సుబానీ, రహీం ఖాన్, నిజాంవుద్దీన్, ఇబ్రహీం, గుంటూరు టీఎన్ టీయూసీ పార్లమెంట్ అధ్యక్షులు దొంతా నాగ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు మన్నవ రఘు, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరును గుంటలూరుగా మార్చేసిన ఘనత వైసీపీదే

- వినూత్న రీతిలో నిరసన తెలిపిన తెలుగుయువత నేతలు



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ రివర్స్ పాలనలో భాగంగా గుంటూరును కూడా రివర్స్ చేసి ఒకప్పటి గుంటలురుగా మార్చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికె దక్కుతుందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ దుయ్యబట్టారు. "మా ఊరు గుంటూరు... గుంటలూరు" అంటూ రాష్ట్రంలో అధ్వానంగా మారి మృత్యుకూపాలుగా గుంతలమయంగా మారిన రోడ్లను వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అధ్వర్యంలో తెలుగుయువత నేతలు వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా నిత్యం విద్యార్థులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న పెద్ద పలకలూరు రోడ్డులో రత్నగిరినగర్ వద్ద రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి అంటూ నీటి గుంటల్లో బాతులు, పేపర్ పడవలు వదిలి నిరసన తెలిపారు. అనంతరం రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రివర్స్ పాలనలో పూర్వం గుంతలూరుగా పేరుగాంచి గుంటూరుగా మారిన ఊరును తిరిగి గుంటలురుగా మార్చారని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో రాష్ట్రంలో రోడ్లన్నీ అద్దంలా మెరిసేలా చంద్రబాబు ప్రత్యేకశ్రద్ధ రోడ్ల నిర్మాణం చేపట్టారని, లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా 25,500 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించి ఎన్నో అవార్డులు సాధించారని అన్నారు. నాలుగేళ్లలో ముఖ్యమంత్రిగా జగన్ ఎన్ని కిలోమీటర్ల రోడ్లు వేసారో శ్వేతపత్రం విడుదల చేయాలని సాయికృష్ణ డిమాండ్ చేశారు. తెలుగురైతు రాష్ట్ర ప్రచార కార్యదర్శి గింజుపల్లి వెంకటేశ్వరావు మాట్లాడుతూ... ముఖమంత్రి తన ఇంటి నుండి 9 కిలోమీటర్ల దూరానికి 9 కోట్లు ప్రజాధనం ఖర్చుతో ఆకాశంలో వెళ్తే... రోడ్లతో ప్రజల పడుతున్న ఇక్కట్లు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఏపి రోడ్లమీద తిరిగే సాహసం చేసి ధైర్యం లేకనే పది కిలోమీటర్లకు కూడా సీఎం జగన్... హెలికాప్టర్లో వెళు తున్నారని మండిపడ్డారు.

రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ... గుంటూరు- హైదరాబాద్ రహదారిపై అడుగుకో గుంత ఏర్పడటంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ ఏడాది జూలై 15వ తేదికి రాష్ట్రంలోని అన్ని రహదారులకు మరమ్మత్తులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన జగన్... ఇప్పటి వరకు రోడ్లు పూర్తి చేయలేదు. గతంలో ఇదే రహదారి నిర్మాణం కోసం తెలుగుయువత పోరాటం చేసిందని, ఏదాది గడిచినా ఇప్పటికి రోడ్డు నిర్మాణం జరగకపోవడం దారుణమన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కాలనీల్లో బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంబంధించిన ప్రజలు ఎక్కువగా నివసిస్తారని, రోడ్డులో గుంతులు ఏర్పడటంతో ఎక్కువ ఇబ్బందులు కూడా వారే గురవుతున్నారు. ఇప్పటికైనా గుంటూరు కార్పొరేషన్ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ప్రచార కార్యదర్శి గింజుపల్లి వెంకటేశ్వరావు, గుంటూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, గుంటూరు అర్బన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య బాబు అల్లుడికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

- శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ కేడర్



శృంగవరపుకోట (చైతన్యరథం): విశాఖ పట్నం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇంఛార్జ్, గీతం యూనివర్సిటీ ఛైర్మెన్, నటసింహం నంద మూరి బాలకృష్ణ చిన్నఅల్లుడు మతుకుమిల్లి భరత్ పుట్టినరోజు సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి శనివారం ఉదయం కొత్తవలస టీడీపీ కార్యాలయం నుండి భారీ వాహనాలతో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి అధ్వర్యంలో విశాఖపట్నం బయలుదేరడం జరిగింది.

### మంగళగిరి నియోజకవర్గంలో..

# చిరువ్యాపారులకు అండగా నారా లోకేష్

- 7 గురికి టిఫిన్, తోపుడు, ఇస్త్రీ బండ్లను పంపిణీ
- మరో ఇద్దరికి వెల్డింగ్ మిషన్లు, ఒక్కరికి సెలూన్ చైర్, మరొకరికి ట్రై సైకిల్ అందజేత



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు చేస్తూ అండగా ఉంటారని, ఇప్పటికే ఎందరో చిరు, వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ, టిఫిన్ బండ్లు ఉచితంగా అందజేసి వారి కుటుంబాల్లో వెలుగు లు నింపారని పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు అన్నారు. నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని గాలిగోపురం వద్ద చిరు వ్యాపారులకు టిఫిన్ బండ్లు, తోపుడు బండ్లు, శ్రామికులకు ఇస్త్రీ బండి,సెలూన్ చైర్, వెల్డింగ్ మిషన్లు, కాలు లేని పెద్దాయనకు ట్రై సైకిల్ ను శనివారం టీడీపీ నాయకులు అందజేశారు. మంగళగిరి పట్టణానికి చిరు వ్యాపారులు బూదాటి వెంకటలక్ష్మి, తమ్మిశెట్టి సరోజిని, ఇష్టంశెట్టి త్రివేణి, పందిరి వెంకట శ్రీ కన్యకు టిఫిన్ బండ్లు, షేక్ మొహమ్మద్ హుస్సేన్, మల్లపురాజు రాముకు తోపుడు బండ్లు, కంచర్ల నాగబాబుకు ఇస్త్రీ బండి అందజేశారు. షేక్ రఫీ, షేక్ జాన్ సైదాలుకు వెల్డింగ్ మెషిన్లు, యాజల తిరుమల కృష్ణకు సెలూన్ చైర్, దివి వెంకటేశ్వరరావుకు ట్రై సైకిల్ అందజేశారు. వీరంతా నారా లోకేష్‌కు అర్జీల రూపంలో విన్నవించుకోగా స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతులమీదుగా వారందరికీ తోపుడుబళ్లను, టిఫిన్ బండ్లను, ఇస్త్రీ బండిని సెలూన్ చైర్ వెల్డింగ్ మిషన్లు ట్రై సైకిల్‌ను అందజేయించారు. వేల రూపాయల విలువైన బండ్లను ఉచితంగా అందజేయడం పట్ల లోకేష్ కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ తమకాళ్ల మీద తాము నిలబడుతూ ఉపాధి పొందుతున్న బడుగుజీవులకు తోడ్పాటు అందించాలని నిర్ణయించుకున్న నారా లోకేష్ సొంత నిధులతో వివిధ రకాల విలువైన బండ్లను చేయించి అందిస్తున్నారు. కులమతాలకు అతీతంగా నారా లోకేష్ సేవా కార్యక్రమాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనునిత్యం నియోజకవర్గంలోని పేదల కష్ట సుఖాల్లో భాగమవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తున్న జగన్‌రెడ్డి

- పేదల కన్నీటి ఆవేదనను.. పెయిడ్ ఆర్టిస్ట్ ముద్ర వేయడం సిగ్గుచేటు..
- బీసీ సాధికారత సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి



విజయవాడ (చైతన్యరథం): ఈరోజువిజయవాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలే కరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీసెల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ... అక్కను వేధిస్తున్న వారిని నిలదీసిన ఓ 15ఏళ్ల బిడ్డపై వైసీపీ గూండాలు దాడి చేసి, నోట్లో పేపర్లు కుక్కి కాళ్లు చేతులు కట్టేసి, పెట్రోల్ పోసి తగులబెట్టేశారు. 9ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి, కేసు పెట్ట నీయకుండా కుటుంబాన్ని బెదిరించారు. మరో వ్యక్తిని పీక కోసి చంపేశారు. మరొకర్ని కర్కశంగా హత్య చేశారు. ఇలా.. అధికార పార్టీ నేతల చేతుల్లో హత్యకు గురై, కుటుంబం రోడ్డున పడి, ఆవేదనతో యువగళం పాదయాత్ర వేదికగా నారా లోకేష్ కి చెప్తే, అండగా నిలబడి ఆదుకుంటుంటే, అవహేళన చేయడానికి మోపిదేవి వెంకటరమణ సిగ్గుపడాలి అని అన్నారు. టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీసెల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర పేర్కొన్నారు. తండ్రిని కోల్పోయి బిడ్డలు, పసుపు కుంకుమలు కోల్పోయి ఆవేదనతో బాధ చెప్పుకుంటే పెయిడ్ ఆర్టిస్టులు అనడానికి మనసెలా వచ్చింది.? మోపిదేవి బీసీ అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి. జగన్‌రెడ్డి వేసే కుక్క బిస్కెట్లు ఆశ పడి... తన జాతిని అవమానించాడు. నాలుగేళ్లుగా రాష్ట్రంలోని బీసీలకు జగన్‌రెడ్డి చేస్తున్న దగాని దగ్గరుండి చూస్తూ.. కూడా నోరెత్తకుండా ఉన్నందుకు కృష్ణానదిలో దూకలని అన్నారు. ఇలాంటి బ్రోకర్లు బీసీ అని చెప్పుకోవడానికి కూడా అర్హత లేదు. అండగా ఉండకపోగ అవమానిస్తం అంటే సహించేది లేదు. బీసీల గురించి తప్పుగా మాట్లాడితే బీసీ సమాజం ఎవడ్ని బనా రాజకీయంగా పాతర వేస్తారని అని హెచ్చరించారు.

## పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో శ్రీ శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరా మంగా 390 రోజులుగా జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్‌లో అన్న దాన మహా యజ్ఞ ం కొనసాగుతున్నది. నియోజకవర్గం పరిధి లో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యా లయాలకు,కళాశాలవిద్యార్థులు, అసు పత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగు లు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీ న్లో 672 మంది కడుపునిండా భోజనం చేశారు. టిడిపి ఇంచార్జ్ శ్రీ శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశా రు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, వేదులా పురి సైదా అధ్వర్యంలో ప్రారంభించారు.

## వెన్ననపూడి గ్రామంలో ప్రతి ఇంటికీ వెనిగండ్ల కూరగాయల పంపిణీ

- వరద బీభత్సంతో మోకాలి లోతు నీటిలోనే మగ్గుతున్న గ్రామస్తులు
- గ్రామంలో ఇంటింటికి మంచినీటినీ సరఫరా చేస్తున్న వెనిగండ్ల రాము

విజయవాడ (చైతన్యరథం) : ఇళ్ల చుట్టూ మోకాలి లోతు వరద నీటిలో మగ్గుతున్న నందివాడ మండలం వెన్ననపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము సమకూర్చిన నిత్యవసర సరుకులను ఆయన సోదరుడు వెనిగండ్ల రామకృష్ణ శనివారం పంపిణీ చేశారు. మోకాలిలోతు నీటిలో ఇంటింటికి వెళ్లి వివిధ రకాల కూరగాయలతో ఉన్న ఐదు కేజీల బ్యాగులను గ్రామస్తులందరికీ అందజేయడం జరిగింది. అకాల వర్షాలకు వెన్ననపూడి, శివారు కాలనీలు నీట మునిగాయి. తమను ఆదుకోవాలంటూ గ్రామస్తులు శుక్రవారం వెనిగండ్ల రామును కోరడంతో వెంటనే ఆయన గ్రామంలో పర్యటించారు. మోకాలి లోతుకుపైగా ఉన్న నీటిలోనే వెనిగండ్ల ఇంటింటికి వెళ్లి గ్రామస్తులందరినీ కలుసుకున్నారు. అదే నీటిలో వెనిగండ్ల మూడు గంటల పాటు నిలబడి ఉండి గ్రామస్తులతో కష్ట సుఖాలను పంచుకున్నారు. వెన్ననపూడి, శివారు కాలనీ దుస్థితిని మండల తహసీల్దార్ దృష్టికి కూడా తీసుకువచ్చారు. మండల తాసిల్దార్ కూడా గ్రామానికి రావడంతో ఆయనతో కలిసి వెనిగండ్ల గ్రామంలో మునిగిపోయిన రోడ్లు, ఇళ్ల చుట్టూ చేరిన వరద నీరు, ఇళ్లలోని పశువులు, కోళ్ల పరిస్థితిని పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఇంటికి బ్రెడ్, పాలు, బియ్యం ఇస్తామని మండల తహసీల్దార్ చెప్పారు. నూనె, పప్పు కూడా ఇచ్చేందుకు వెనిగండ్ల మండల తాసిల్దార్‌తో మాట్లాడి ఆయనను ఒప్పించారు. ఆ సందర్భంగానే ప్రతి ఇంటికి కూరగాయలు, మంచినీటిని సరఫరా చేస్తానని వెనిగండ్ల చెప్పారు. అన్నట్టుగానే గ్రామంలోని ప్రతి ఇంటికి వెనిగండ్ల రాము సోదరుడు రామకృష్ణ వెళ్లి కూరగాయలను పంపిణీ చేశారు. అలాగే ప్రతి ఇంటికి 20 లీటర్ల చొప్పున మంచినీటిని కూడా వెనిగండ్ల సరఫరా చేస్తున్నారు. ముంపు భయంతో బిక్కు బిక్కుమంటూ గడుపుతున్న వెన్ననపూడి గ్రామస్తులకు వెనిగండ్ల భరోసా నింపుతూ వస్తున్నారు.

గ్రామస్తులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తెలుగుదేశంపార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటానని వెనిగండ్ల చెప్పారు. కష్టకాలంలో తమ వెన్ననపూడి గ్రామాన్ని వెనిగండ్ల ఆదుకున్నారంటూ ఆయనకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలియజేశారు.



## టపాసుల గోదాంలో భారీ పేలుడు

- 8 మంది మృతి, 30మందికి పైగా గాయాలు



చెన్నై : కృష్ణగిరి జిల్లా పాళయపేట ప్రాంతంలోని టపాసుల గోదాములో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి చెందగా, 30 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటిన కృష్ణగిరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందంటు న్నారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే గోదాం పూర్తిగా దగ్ధం కాగా, గోదాం సమీపంలోని మూడు ఇళ్లు కుప్పకూలాయి. శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఫ్యాక్టరీ రవి అనే వ్యక్తికి చెందినదిగా గుర్తించినట్టు కృష్ణగిరి ఎస్పీ సరోజ్ కుమార్ ఠాకూర్ తెలిపారు. కాగా, ప్రమాద కారణాలు కానీ, ఏ మేరకు ఆస్తినష్టం జరిగిందనేది తెలియాల్సి ఉంది. మృతుల కుటుంబాల రోదనలతో ఆ ప్రాంతంలో విషాదం అలముకుంది. మంగళవారం తమిళనాడులోని విరుదునగర్ జిల్లా శివకాశిలోని బాణాసంచా యూనిట్‌లో జరిగిన పేలుడులో ఇద్దరు మహిళా కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.

## డబుల్ సెంచరీకి చేరువలో టమాటా

- మదనపల్లె మార్కెట్లో నాణ్యమైన కిలో టమాటా రూ.196



అమరావతి (చైతన్యరథం): డబుల్ సెంచరీకి చేరువలో.. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మార్కెట్లో నేడు టమాటా ధర రికార్డు స్థాయిలో పలికింది. కిలో నాణ్యమైన టమాటా ధర ఏకంగా రూ. 196 పలికింది. అయితే, టమాటాల ధర పెరుగుదలకు ప్రధాన కారణం.. బయట ప్రాంతాల్లో దిగుబడి లేకపోవడం, మదనపల్లె ప్రాంతంలో సీజన్ చివరి దశ కావడంతో ధరలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయని వ్యా పారులు, అధికారులు చెబుతున్నారు. మదనపల్లె మార్కెట్లో శనివారం రోజున కేవలం 253 టన్నుల సరకు మాత్రమే వచ్చిందని వ్యాపారులు తెలిపారు. దీంతో మార్కెట్లో మొదటి రకం కిలో టమాటా ధర రూ.160 నుంచి రూ.196గా, రెండవ రకం టమాట రూ.120 నుంచి రూ.156 వరకు పలికిందని పేర్కొ న్నారు. ఇక, 25 కేజీల బుట్ట ధర రూ.4500 నుంచి రూ. 4,900 వరకూ వ్యా పారులు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

## ఆగస్టులో 14 రోజులు బ్యాంక్ సెలవులు




ఢిల్లీ : రెండు రోజుల్లో జూలై నెల ముగిసి అగస్టు నెలలో అడుగు పెట్టనున్న నేపథ్యంలో తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆగస్టు నెలకు సంబంధించిన బ్యాంక్ సెలవుల జాబితాను విడుదల చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెలా బ్యాంక్ సెలవుల జాబితాను విడుదల చేస్తుంది. దేశంలోని వివిధ జోన్లలో మొత్తం 14 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఎవరైనా బ్యాంకుకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించాలనుకుంటే ఖచ్చితంగా సెలవులకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాల్సిందే..

ఎవరైనా ఖాతాను తెరవబోతున్నా లేదా బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ఇతర ముఖ్యమైన పనిని చేయాలనుకున్నా ఈ సెలవుల జాబితాను పరిగణించాలి. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలను అనుసారించి ప్రభుత్వ సెలవు దినాలలో అన్ని బ్యాంకులు మూసివేస్తారు. అంతేకాదు కొన్ని బ్యాంకులకు ఆయా రాష్ట్రానికి సంబంధించిన పండగలు, పర్వదినాలను సెలవులుగా ఇస్తారు.

# మణిపూర్‌లో ఇండియా ఎంపీల బృందం

- శాంతి పునరుద్ధరణకేనని స్పష్టం చేసిన నేతలు
- సహాయ శిబిరాల సందర్శన,
నేడు గవర్నర్‌తో భేటీ



ఇంఫాల్ : జాతుల వైరంతో కల్లోలంగా మారిన మణిపూర్‌లో పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన ఎంపీల బృందం శనివారం ఆ రాష్ట్రానికి చేరుకుంది. హింసాత్మకంగా దెబ్బతిన్న రాష్ట్రంలో క్షేత్ర స్థాయి పరిస్థితులను నేతలు అంచనా వేయనున్నారు. అలాగే కొద్దికాలంగా పునరావాస శిబిరాల్లో తల దాచుకుంటున్న మెయితీ, కుకీ వర్గాల ప్రజలతో మాట్లాడనున్నారు. రాష్ట్రంలో కుకీల ప్రాబల్య కొండ ప్రాంతాలు, మెయితీల ప్రాబల్య లోయ ప్రాంతాల్లో హింస చెలరేగిన ప్రాంతాలను కూడా వారు సందర్శించి, బాధితులతో మాట్లాడనున్నారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రతిపక్ష నేతలు ఢిల్లీ నుండి విమానంలో ఇంఫాల్‌లో చేరుకుని, ఆపై హెలికాప్టర్‌లో అల్లర్లలో తీవ్రంగా దెబ్బతిన్న చురాచంద్‌పూర్‌కు వెళ్లారు. అక్కడ వారు కుకీ తెగ నాయకులు, పౌర సమాజం, మహిళా సంఘాలతో సమావేశమయ్యారు. సహాయక శిబిరాలను సందర్శించిన తర్వాత కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి విలేకరులతో మాట్లాడుతూ తమ పర్యటన రాజకీయ ప్రయోజనాల కోసం కాదన్నారు. మణిపూర్ ప్రజల బాధను అర్థం చేసుకోవడమే తమ పర్యటన ఉద్దేశమన్నారు. మెయితీ, కుకీ వర్గాల పరస్పర దాడులతో కల్లోలిత ప్రాంతంగా మారిన మణిపూర్ సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనేందుకే తాము వచ్చామన్నారు. మణిపూర్‌లో తలెత్తిన జాతుల పరంగా సున్నితమైన పరిస్థితులకు పరిష్కారం చూపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది శాంతిభద్రతల పరిస్థితి కాదు కానీ అక్కడ మతపరమైన హింస ఉంది. ఇది దాని పొరుగు రాష్ట్రాలను కూడా ప్రభావితం చేస్తోంది. మణిపూర్‌లో వాస్తవ పరిస్థితిని అంచనా వేయబోతున్నాం అని అయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు సీబీఐ దర్యాప్తు గురించి మాట్లాడుతోంది.. వారు ఇప్పటి వరకు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కే చెందిన మరో ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ మణిపూర్‌లో తాము గుర్తించిన వాస్తవాలను పార్లమెంటు ముందు ఉంచుతామన్నారు. పార్లమెంటులో అనుమతించకుంటే విలేకరుల సమావేశంలో వెల్లడిస్తామన్నారు. టీఎంసీ ఎంపీ సుస్మితా దేవ్ మాట్లాడుతూ, తమ బృందం ఇరు వర్గాల ప్రతినిధులతో మాట్లాడుతుందని చెప్పారు. అందరి బాధలను అర్థం చేసుకోవాల్సి ఉంది..మేము కుకీలు, మొయితీలు ఇద్దరితో మాట్లాడుతామని ఆమె చెప్పారు. ప్రభుత్వం విఫలమైంది, కాబట్టి మేము ఇక్కడకు వచ్చి ఈ సమస్యకు పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. ఎంపీల బృందం కుకీల శిబిరాలను సందర్శించి ఇంఫాల్‌కు తిరిగి వచ్చే ముందు మెయితీ కమ్యూనిటీ సభ్యులను కలుస్తారు. 21 మంది నేతల బృందంలో కాంగ్రెస్ నేతలు అధిర్ రంజన్ చౌదరి, గౌరవ్ గొగోయ్, పూలోదేవి నేతమ్, కె సురేష్, సుస్మితా దేవ్(తృణమూల్ కాంగ్రెస్), సుశీల్ గుప్తా(ఆప్ ), శివసేన (యూటీటీ) నుంచి అరవింద్ సావంత్, కనిమొళి కరుణానిధి(డీఎంకే), జేడీయూ నాయకులు రాజీవ్ రంజన్ సింగ్, అనీల్ ప్రసాద్ హెగ్డే, సంతోష్ కుమార్ (సీపీఐ), ఏఏ రహీమ్, మనోజ్ కుమార్ (ఆర్జేడీ), జావేద్ అలీ ఖాన్ (సమాజ్‌వాదీ పార్టీ), మహువా మాజి (జేఎంఎం), పీపీ మహమ్మద్ ఫైజల్ (ఎన్సీపీ), ఈటీ మహమ్మద్ బషీర్, ఎన్‌కే ప్రేమచంద్రన్, డీ రవికుమార్ , తిరు తోల్ తిరుమావళవన్, జయంత్ సింగ్ ఉన్నారు. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ మే 3 నుండి జాతి హింసలో మునిగిపోయింది, ఇందులో 160 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

### నేడు గవర్నర్‌తో భేటీ

ఈ ప్రతినిధి బృందం ఆదివారం మణిపూర్ గవర్నర్ అనుసూయా ఉయికేని కూడా కలవనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, సాధ్యమైనంత త్వరగా శాంతి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించనుంది. అంతకు ముందు గవర్నర్‌కూడా చురాచంద్‌పూర్ పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలు గవర్నర్ ముందు తమ గోడు వెళ్లబోసుకుని భోరుమన్నారు. వారి బాధలు విని గవర్నర్ చలించిపోయారు. గర్షణల్లో ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

### రంగంలోకి సీబీఐ

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన సంఘటనపై సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు బయటకు రావటంతో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విషయం తెలిసిందే. దీంతో మణిపూర్ అల్లర్లు, మహిళల నగ్న వీడియోల కేసును సీబీఐకి అప్పగిస్తూ కేంద్రం నిర్ణమం తీసుకుంది. దీనిపై దర్యాప్తు ప్రారంభించిన సీబీఐ మహిళలను నగ్న వీడియోలకు సంబంధించి ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

### ఆ రాష్ట్రాలపై కూడా నివేదికలు ఇస్తారా: అనురాగ్ ఠాకూర్

మణిపూర్‌లో పర్యటిస్తున్న ఇండియా కూటమి ఎంపీలు రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మహిళలపై జరుగుతున్న హింసపై కూడా నివేదిక ఇస్తారా అని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రశ్నించారు. ఇండియా కూటమి ఎంపీల మణిపూర్ పర్యటనను ఒక డ్రామాగా అయన అభివర్ణించారు. ఈ 20 మంది ఎంపీలు రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌ల్లో కూడా పర్యటించి నివేదికలు ఇవ్వాలన్నారు.

# సరదాగా చిన్నారులతో గడిపిన ప్రధాని

- అఖిల భారతీయ శిక్ష సమాగం ప్రారంభం



న్యూఢిల్లీ : జాతీయ విద్యా విధానం 20203 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఢిల్లీలోని భారత్ మండపంలో అఖిల భారతీయ శిక్షా సమాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'PM SHRI' పథకం కింద మొదటి విడత నిధులను కూడా విడుదల చేశారు. ఈ పథకం కింద 6,207 పాఠశాలలు మొదటి విడతగా మొత్తం రూ. 630 కోట్లు పొందాయి. అలాగే 12 భారతీయ భాషలలోకి అనువదించబడిన విద్య, నైపుణ్య పాఠ్యప్రణాళిక పుస్తకాలను కూడా విడుదల చేశారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా ప్రదర్శిం చిన ఎగ్జిబిషన్‌ను కూడా ప్రధాని తిలకించారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మోదీ ప్రసంగిస్తూ, దేశం గతిని, అదృష్టాన్ని మార్చే అంశాలలో విద్య ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. 21వ శతాబ్దపు భారతదేశం ముందుకు సాగుతున్న లక్ష్యాలను చేరుకోవడంలో మన విద్యావిధానం పెద్ద పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అఖిల భారతీయ శిక్షా సమాగం ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి.. విద్యకు చర్చ, సంభాషణలు ముఖ్యమని అన్నారు. వారణాసిలో కొత్తగా నిర్మించిన రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో గత అఖిల భారతీయ శిక్షా సమాగం జరగడం, ఈ సంవత్సరం అఖిల భారతీయ శిక్షా సమాగం సరికొత్త భారత్ మండపంలో జరగడం యాదృచ్ఛికంగా జరిగిన విషయాన్ని ప్రధాని ప్రస్తావించారు. కాశీ రుద్రాక్ష నుండి ఆధునిక భారత మండపం వరకు.. ప్రాచీన, ఆధునికతల సమ్మేళనం అఖిల భారతీయ శిక్షా సమాగం ప్రయాణంలో అంతర్లీన సందేశం ఉందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. భారతదేశ విద్యా వ్యవస్థ ఒకవైపు ప్రాచీన సంప్రదాయాలను పరిరక్షిస్తూనే మరోవైపు శాస్త్ర సాంకేతిక రంగంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. విద్యారంగంలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి తోడ్పడిన వారిని ప్రధాని మోదీ అభినందించారు. ఇవాళ జాతీయ విద్యా విధానం 3వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా.. దీనిని ఒక మిషన్‌గా తీసుకుని, తమ సేవలందించిన మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులకు ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఎగ్జిబిషన్ గురించి మాట్లాడుతూ.. నైపుణ్యాలు, విద్య, వినూత్న పద్ధతుల ప్రదర్శనను ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. మన దేశంలో చిన్న పిల్లలు తాము గడిపిన సరదా అనుభవాల ద్వారా నేర్చుకుంటున్న వైనాన్ని ఆయన ప్రస్తావించారు. అంతేకాదు.. ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించాలని సదస్సుకు హాజరైన అతిథులను ప్రధాని మోదీ కోరారు.

యుగపు మార్పులకు కొంత సమయం పడుతుందని పేర్కొన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ఎన్‌ఈపీలో సంప్రదాయ విజ్ఞానం, భవిష్యత్ సాంకే తికతలకు అంతే ప్రాధాన్యం ఉందని చెప్పారు. ప్రాథమిక విద్యలో కొత్త పాఠ్యాంశాలు, ప్రాంతీయ భాషల్లో పుస్తకాలు, ఉన్నత విద్య కోసం, దేశంలో పరిశోధనా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయ డం కోసం విద్యా ప్రపంచంలోని వాటాదా రుల కృషిని ఆయన ప్రస్తావించారు. 10+2 విధానం స్థానంలో ఇప్పుడు 5+3+3+4 విధానం అమల్లో ఉందని విద్యార్థులకు అర్థమైందని అన్నారు. విద్య 3 సంవత్సరాల వయస్సులో ప్రారం భమవుతుం దని, దీని ద్వారా దేశం మొత్తం ఏకరూపతను తీసుకువస్తుంది. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన తెలియజేశారు.

# అత్యంత వేడి నెలగా ఈ ఏడాది జూలై

**- యుఎన్ చీఫ్ జూలైలో రికార్డులో అత్యంత వేడి నెలగా ఉందన్నారు -**

**న్యూయార్క్:** ప్రపంచ వాప్తంగా పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలపై వాతావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూలై నెల అత్యంత వేడి నెలగా రికార్డుల్లోకి ఎక్కనుందని ఐక్యరాజ్యసమితి (యూఎన్) సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెర్రెస్ అన్నారు. గ్లోబల్ వార్మింగ్ స్థానంలో గ్లోబల్ బాయిలింగ్ యుగం వచ్చిందన్నారు.. ఐక్యరాజ్యసమితి ప్రపంచ వాతావరణ సంస్థ, యూరోపియన్ యూనియన్‌కు చెందిన కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ సంస్థ ఒక సంయుక్త ప్రకటనలో 2023, జూలై నెల ఉష్ణోగ్రతల పరంగా అన్ని రికార్డులను దాటిందన్నారు. ఎల్ నినో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నమూనాలలో పెద్ద మార్పులను కలిగిస్తుందని వాతావరణ నిపుణులు లండన్‌లోని



కింగ్స్ కాలేజ్ అధ్యాపకుడు, 'ఎల్ నినో ఇన్ వరల్డ్ హిస్టరీ' రచయిత జార్జ్ అడమ్సన్ చెప్పారు. ఎల్ నినో సమయంలో సముద్రాల నుండి వాతావరణానికి ఎక్కువ శక్తి విడుదల అవుతుంది. అంటే మొత్తం ప్రపంచ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతాయన్నారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించాల్సిన అవసరం మునుపెన్నడూ లేనంత అత్యవసరమని ప్రపంచ వాతావరణ సంస్థ సెక్రటరీ జనరల్ పెట్టెరి తాలస్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై వేడి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపించింది. గ్రీకు ద్వీపం రోడ్స్‌లో కార్చిచ్చుల కారణంగా వేలాది మంది పర్యాటకులు ఇబ్బందులు పడ్డారన్నారు. అమెరికా నైరుతి ప్రాంతం వేడితో ఉడికిపోయిందన్నారు. వాయువ్య చైనాలో ఉష్ణోగ్రతలు 52.2 సెల్సియస్‌గా నమోదయ్యాయన్నారు. శిలాజ ఇంధన వినియోగం కారణంగానే ఉష్ణోగ్రతలు పెరిగిపోతు న్నాయని శాస్త్రవేత్తలు అంగీకరిస్తున్నారు.

# భారతలో చక్కర్లుకొట్టిన పాకిస్థాన్ విమానం

**- గంటకుపైగా 3 రాష్ట్రాలపై చక్కర్లు**

**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ అంటే ఎప్పుడూ పరిస్థితి ఉద్రిక్తంగా ఉంటుంది. తరచూ పాకిస్థాన్ చేసే కవ్వింపు చర్యలను భారత సైన్యం ధీటుగా తిప్పికొడుతూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన ఓ సంఘటన తీవ్ర సంచలనంగా మారింది. పాకిస్థాన్‌కు చెందిన ఓ విమానం భారత గగనతలంలోకి ప్రవేశించింది. గంటకుపైగా భారత భూభాగంపై చక్కర్లు కొట్టింది. 3 రాష్ట్రాలపై తిరిగిన ఆ పాక్ విమానం.. తర్వాత మళ్లీ తిరిగి పాక్ వెళ్లింది. భారత్, పాకిస్థాన్ సరిహద్దు అంటే ఇరు దేశాలకు సున్నితమైన ప్రాంతం. ఈ సరిహద్దు వద్ద ఎలాంటి కదలికలు ఏర్పడినా రెండు దేశాల సైన్యం అప్రమత్తమవుతుంది. అయితే గత కొంత కాలంగా పాకిస్థాన్ నుంచి డ్రోన్ల ద్వారా డ్రగ్స్, ఆయుధాలు సరఫరాను భారత బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది అడ్డుకుంటూనే ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఓ విమానం.. భారత భూభాగంలోకి ప్రవేశించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భారత్‌లోకి ప్రవేశించిన పాక్ విమానం.. 3 రాష్ట్రాల్లో గంటకుపైగా చక్కర్లు కొట్టింది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు స్పందించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు పాకిస్థాన్‌లోని కరాచీ నుంచి పీఐఏ-308 ప్యాసింజర్ విమానం ఇస్లామాబాద్‌కు బయల్దేరింది. అయితే విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే



వాతావరణం ప్రతికూలంగా మారిపోయింది. దీంతో విమానం.. వెళ్లాల్సిన మార్గం నుంచి దారి మళ్లి సాయంత్రం 5 గంటల 20 నిమిషాలకు భారత్‌లోకి ప్రవేశించింది. అనంతరం ఆ విమానం గంటకు పైగా భారత గగనతలంపై ఎగిరింది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల మీదుగా ప్రయాణించింది. సుమారు గంట 12 నిమిషాల పాటు ఈ 3 రాష్ట్రాల్లో చక్కర్లు కొట్టింది. అయితే చివరికి సాయంత్రం 6 గంటల 14 నిమిషాలకు తిరిగి పాక్ గగనతలానికి వెళ్లిపోయింది.

# హెచ్-1బీ దరఖాస్తుదారులకు శుభవార్త

**త్వరలోనే రెండో రౌండ్ లాటరీ**

వాషింగ్టన్: హెచ్-1బీ దరఖాస్తుదారులకు అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ (యూఎస్‌సీఐఎస్) శుభవార్త చెప్పింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఈ కేటగిరీలో వీసాల జారీ కోసం రెండో రౌండ్ లాటరీని త్వరలోనే నిర్వహించనున్నారు. ఈ నిర్ణయంతో భారతీయ నిపుణులకు ఎక్కువగా ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. హెచ్-1బీ వీసాల కోసం ఇప్పటికే అర్హత సాధించిన ఎలక్ట్రానిక్




దరఖాస్తుల నుంచి త్వరలోనే లాటరీ విధానంలో దరఖాస్తుదారులను ర్యాండమ్‌గా ఎంపిక చేయనున్నట్లు యూఎస్‌సీఐఎస్ పకటించింది. హెచ్-1బీ వీసాల తొలి లాటరీ రౌండ్ మార్చిలో జరిగింది. అమెరికా ఏటా 65 వేల వీసాలను జారీ చేస్తుంటుంది. అమెరికా యూనివర్సిటీల్లో స్టెమ్ కోర్సులు చేసిన విదేశీయుల కోసం మరో 20 వేల హెచ్-1బీ వీసాలు అందుబాటులో ఉంటాయి. అమెరికా తాజా నిర్ణయంతో భారతీయ టెకీలకు లాభదాయకమన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# సమాజానికి దూరంగా అడవుల్లో బతుకుదామని వెళ్లి ప్రాణాలు కోల్పోయారు

**కొలరాడో:** చుట్టూ ఉన్న సమాజంలోని అనేక అవలక్షణాలకు, అసౌకర్యాలకు, గందరగోళాలకు, అసూయాద్వేషాలకు దూరంగా ప్రపంచంతో సంబంధం లేకుండా బతకాలని ఆ ముగ్గురూ కోరుకున్నారు. కొండలు, అడవుల్లోకి వెళ్లి మనుషులతో సంబంధంలేకుండా జీవించాలనుకున్నారు. కానీ, అక్కడ ఎదురైన అవరోధాలను ఎదుర్కొని నిలవలేక ప్రాణాలే కోల్పోయారు. నాగరికతకు దూరంగా బతకాలని వెళ్లిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు, వారిలో ఒకరి కుమారుడు కొలరాడోలోని రాకీ పర్వతాల్లో చనిపోయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాకీ పర్వతాల్లోని ఒక మారుమూల ప్రదేశంలో క్రిస్టిన్, రెబెక్కా వాన్స్‌లతో పాటు వారి 14 ఏళ్ల కుమారుడి అవశేషాలను ఇటీవల గుర్తించారు. ఫోరెన్సిక్ నిపుణుల పరిశీలన అనంతరం, వారు ఆకలి వల్ల కానీ శీతాకాలంలో గడ్డకట్టించే చలి కారణంగా కానీ చనిపోయి ఉంటారని నిపుణులు చెప్పారు. కొండల్లోకి వెళ్లిన ఆ కుటుంబం వేసవిలో క్యాంపుల్లో నివసించడం మొదలుపెట్టింది. కానీ, ఆ తరువాత వాతావరణం మారిన తరువాత వీరు ఇబ్బందులుపడ్డారు. రెబెక్కా వాన్స్ సవతి సోదరి ట్రెవలా జారా వాషింగ్టన్ పోస్ట్‌తో మాట్లాడుతూ.. ఈ ప్రపంచం నడుస్తున్న తీరు రెబెక్కాకు నచ్చలేదు. ఈ ప్రపంచంతో పాటు అన్నింటికీ దూరంగా తన కుమారుడు, చెల్లెలు క్రిస్టిన్‌తో కలిసి ఒంటరిగా బతికితే బాగుంటుందని రెబెక్కా అనుకున్నారు అని చెప్పారు. అక్కాచెల్లెళ్లతో పాటు వారి వెంట ఉన్న బాలుడికి అడవిలో బతికిన అనుభవం లేదు. కొలరాడో పర్వతాల్లో ఎలా జీవించాలో తెలుసుకోవడానికి వారు ఆన్‌లైన్ వీడియోలను చూశారని జారా తెలిపారు. సమాజానికి దూరంగా ఎలా బతకాలో ఆన్‌లైన్ వీడియోలు చూస్తే తెలియదు. ఎలాంటి అనుభవం లేకుండా వీడియోలు చూసి అలా చేయకూడదు. పైగా వారు దీనికి సిద్ధంగా లేకపోవడం వల్ల ఆకలితో అలమటించారు అని జారా చెప్పారు. గుడ్‌బై చెప్పేందుకు చివరిసారిగా తమ సవతి సోదరి ఇంటికి వెళ్లిన ఆ ముగ్గురు, ఆ తర్వాత అడవి బాట పట్టారు. మేము వారిని ఆపేందుకు ప్రయత్నించాం. కానీ, వారు మా మాట వినలేదు. అప్పటికే ఇక్కడ నుంచి వెళ్లిపోవాలనే గట్టి నిర్ణయం వారు తీసుకున్నారు" అని జారా వివరించారు వారి మరణాలకు కారణం ఇంకా తెలియాల్సి ఉందని అధికారులు అన్నారు. గునిసన్ నేషనల్ ఫారెస్ట్‌లోని గోల్డ్ క్రీక్ క్యాంప్ గ్రౌండ్‌లో కుళ్లిన స్థితిలో ఉన్న కొన్ని మానవ శరీర అవశేషాలను జూలై 9న ఒక వ్యక్తి గమనించారు. 9,000 అడుగుల ఎత్తులోని ఒక ప్రదేశంలో ఉన్న ఒక టెంట్‌లో ఇద్దరి మృతదేహాలను, టెంట్ బయట మరో శవాన్ని కనుగొన్నట్లు గునిసన్ కౌంటీ కొరొనర్ మైకేల్ బర్న్స్ చెప్పారు. బాలుడి పేరును వారు వెల్లడించలేదు. ఈ విషయం రెండురోజుల క్రితం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# కుప్పకూలిన ఆస్ట్రేలియన్ మిలటరీ హెలికాప్టర్

- సైనిక విన్యాసాలు చేస్తుండగా ఘటన
- నలుగురి గల్లంతు



**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియాలో మిలటరీ హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో నలుగురు గల్లంతు అయ్యారు. ఆస్ట్రేలియా ఈశాన్య తీరంలో సైనిక విన్యాసాలు చేస్తుండగా ఆర్మీ హెలికాప్టర్ నీటిలో మునిగిపోయింది. దీంతో నలుగురు సిబ్బంది అదృశ్యమయ్యారని ఆస్ట్రేలియా రక్షణ శాఖ మంత్రి రిచర్డ్ మార్లెస్ శనివారం తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి క్వీన్స్ ల్యాండ్ లోని హామిల్టన్ ద్వీపంలో సైనిక విన్యాసాలు చేస్తుండగా హెలికాప్టర్ కూలిపోయిందని చెప్పారు. దీంతో నలుగురు ఎయిర్ క్రూ ఉద్యోగులు గల్లంతు అయ్యారని, వారి కుటుంబాలకు సమాచారం అందజేశామని అన్నారు. జపాన్, ఫ్రాన్స్, జర్మనీ, దక్షిణ కొరియాకు చెందిన సైనికులు పాల్గొన్న ఈ విన్యాసాలను ఈ ప్రమాదం కారణంగా నిలిపివేశారు. చైనా నుంచి ఎదురవుతున్న ముప్పు కారణంగా ఇటీవలి కాలంలో ఆస్ట్రేలియా సాయుధ బలగాలను బలోపేతం చేసింది.

## ఇండోనేషియాలో కరోనా కొత్త వేరియంట్



**జకార్తా:** 2020 నుండి మూడేళ్లు ప్రపంచాన్నే గడగడలాడించి, అంతరించిపోయిందనుకున్న కరోనా మహమ్మారికి సంబంధించి తాజాగా కొత్త వేరియంట్ బయటపడింది. ఇటీవల ఇండోనేషియా రాజధాని జకార్తాలోని ఒక వ్యక్తిలో ఈ వేరియంట్‌ను కనుగొన్నారు. దీనిని అనేక రెట్లు ఉత్పరివర్తన చెందిన డెల్టా వేరియంట్ రూపాంతరంగా గుర్తించారు. ఇది ఓమిక్రాన్ కంటే వేగంగా వ్యాపిస్తోందంటున్నారు. దీనికి ఇంకా పేరు పెట్టలేదు. ఆ వైరస్ ఎంత ఎక్కువ మ్యూటెంట్ చెందితే... అదే స్థాయిలో వ్యాప్తి చెందే అవకాశం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. అయితే ఈ ఉత్పరివర్తన వల్ల కలిగే ప్రమాదం గురించి వైద్య ప్రపంచంలో అంత స్పష్టత లేదు. అయితే ఇండోనేషియాలో వేగంగా వ్యాప్తి చెందుతున్న కరోనా వైరస్ యొక్క ఈ ఉత్పరివర్తన చాలా సాధారణమైనదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నారు. ఆ వైరస్‌తో మనుషులకు ప్రమాదం చాలా తక్కువేనన్నారు. ఏదేమైనప్పటికీ కరోనా నియమాలను పాటించాలని... అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. ఇలాంటి వైరస్ లు వ్యాక్సిన్ తీసుకున్న వారిని ఏం చేయలేవని అన్నారు.

## కువైత్‌లో గుండెపోటుతో ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త కన్నుమూత

**కువైత్:** కువైత్‌లో ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త ముస్తఫా ఈ నెల 26న గుండెపోటుతో చనిపోయారు. ముస్తఫా తొలుత చిన్న తరహా బిజినెస్‌లు నిర్వహించేవారు. అనంతరం హవల్లీ ప్రాంతంలోని ప్రసిద్ధ అల్మాస్ రెస్టారెంట్ కి యజమానిగా మారారు. అలాగే ఐఎఫ్ఎల్ అసోసియేషన్‌లో చురుకైన సభ్యుడు కూడా. అటు కువైత్‌లోని తమిళనాడు ముస్లిం కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా పని చేశారు. టీఎంసీఏ నిర్వహించిన సామాజిక సామరస్య సదస్సు విజయవంతం కావడానికి ఆయన కీలకంగా వ్యవహరించారు. మానవత్వ సంబంధాలకు ఎంతో విలువనిచ్చేవారని ఆయనతో కలిసి పనిచేసిన వారు చెప్పారు. ముస్తఫా సంస్మరణ సభకు భారీగా తరలివచ్చిన ప్రవాసులు ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముస్తఫాకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



# అధికార వైసీపీ అనగానే తోకాడించే నాలుగో సింహం

# ప్రతిపక్షం అనగానే రోడ్డెక్కి రెచ్చిపోతోంది





గన్నవరం టీడీపీ ఆఫీస్ విధ్వంసం ఘటనలో టీడీపీ నేతలపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టిన పోలీసులు, వైసీపీ రౌడీల గడ్డం పట్టుకుని బతిమిలాడారు



పుంగనూరులో బీసీ నాయకుడు రామచంద్ర యాదవ్‌ను వైసీపీ రౌడీల నుండి రక్షించడానికి కేంద్ర హోంశాఖ మంత్రి కలుగజేసుకోవాల్సి వచ్చింది



కుప్పంలో 65మంది టీడీపీ కార్యకర్తలు, మద్దతుదారులపై నాన్ బెయిలబుల్ కేసులు



రాజధానికి భూములిచ్చిన మహిళా రైతుల కడుపులో కాలితో తన్నిన కర్కశ పోలీసులు



పల్నాడులో టీడీపీ కార్యాలయానికి వైసీపీ రౌడీలు నిప్పు పెడితే టీడీపీ నేతలపైనే కేసులు పెట్టిన పోలీస్


ఏంటే.
- ఎవణ్ని అడిగి భూములిచ్చారే?
- ఎక్కువ మాట్లాడితే డొక్కలు పగులుతాయ్!

ప్రజలకు ప్యాంటు జిప్ తీసి చూపించిన గోరంట్ల మాధవ్ పై నో కేసు






వైసీపీ నేతల అండతో విశాఖలో అక్రమాలకు పాల్పడి అరెస్టయిన పోలీస్ అధికారిని స్వర్ణలత